నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
శుక్రవారం 13 జూన్ 2025 పేజీలు 8













# ఏడాది పాలనపై తెలుగు తమ్ముళ్ల విజయోత్సవం

జిల్లా వ్యాప్తంగా ద్విచక్రవాహన ర్యాలీలు, కేక్ కటింగ్

అంబరాన్నంటేలా సంబరాలు



# ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

## ప్రజలకు హౌసింగ్ పొజిషన్ సర్టిఫికెట్లు వెంటనే ఇవ్వాలి

## మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి ఆదేశాలు

కొండెపి, మేజర్‌న్యూస్: తమ సమస్యలపై ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజల్ని రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిప్పకుండా తక్షణమే సమస్యలు పరిష్కరించాలని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం ప్రకాశం జిల్లా తూర్పునాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గ ఎమ్మార్వోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో రెవెన్యూ సమస్యలు తక్షణమే పరిష్కరించాలన్నారు. ప్రజలకు సకాలంలో హౌసింగ్ పొజిషన్ పట్టాలు ఇవ్వాలని మంత్రి ఆదేశించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మంత్రి సూచించారు.



- నియోజకవర్గంలో రూ.251.69 కోట్లతో అభివృద్ధి పరుగులు
- ప్రాణం పోసుకున్న రహదారులు, సంక్షేమ వసతిగృహాలు
- బాలికల విద్య, సంక్షేమ పాఠశాలలు, పేదల వైద్యానికి పెద్దపీట
- వాడవాడలా కమ్యునిటీ హాళ్లు, సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణాలు
- విజన్ 2047 లక్ష్యం దిశగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ అడుగులు

## ఏడాది సుపరిపాలనలో...

# అభివృద్ధి దిశగా అద్దంకి



3 లో...

# ఆటిజం కేంద్రాల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు



అద్దంకి, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా పరిధిలోని నాలుగు మున్సిపాలిటీలలో ఆజం కేంద్రాల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని జిల్లా సమగ్ర శిక్ష ఐ ఈ కోఆర్డినేటర్ ఎం. జోష్ణ అన్నారు. మండలంలో పి.యం. శ్రీ.పధకం అమలు జరుగుచున్న కాకాని పాలెం ప్రాథమిక పాఠశాలను మరియు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల తిమ్మాయిపాలెంను మండల విద్యాశాఖాధికారి బూదాటి సుధాకరరావుతో కలసి సందర్శించడం జరిగినది. జోష్ణ మాట్లాడుతూ జిల్లాలో అద్దంకి, చీరాల, భాపట్ల, రేపల్లె 4 మున్సిపాలిటీలలో ఆటిజం కేంద్రాలు నిర్మిచుటకు ప్రభుత్వం నిధులను మంజూరు చేసినదని, ఒక్కొక్క కేంద్రానికి 27.75 లక్షలు మజూరు చేసినట్లు తెలిపారు. అద్దంకిలో కాకానిపాలెం ప్రాథమిక పాఠశాల నందు ఆటిజం కేంద్రం నిర్మించడానికి స్థలమును పరిశీలించారు. ప్రస్తుతం తాత్కాలికంగా పాఠశాలలోని రెండు గదులను పరిశీలిం చారు. ఆటిజం కేంద్రం ముఖ్య ఉద్దేశ్యం ఆటిజం పిల్లలను గుర్తించడం,వారిని సాధారణ పిల్లలతో కలిపి జీవన నైపుణ్యాలను మెరుగు పరచడం కొరకు నిష్ణాతులైన వైద్య నిపుణుల పర్యవేక్షణలో ఆటిజం తీవ్రతను తగ్గించి వారిని సాధారణ విద్యార్థులతో మమే కమగులాగా ప్రత్యేకంగా శిక్షణ అందించడం జరుగుతుంది. తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం,వైద్య సదుపాయాలు కల్పించడం జరుగుతోందని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గంగాధర్, శ్రీనివాసరావు, ఐ.ఈ. ఆర్.టీ.ఉపాధ్యాయులు కొంగల శ్రీనివాసు, పాలపర్తి యోనా, సి.ఆర్.పీ.లు రామకృష్ణ, రమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా తూనుగుంట్ల సాయిబాబా పుట్టినరోజు వేడుకలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి,స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం అభివృద్ధి కమిటీ అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా 65వ పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డొక్కు శ్రీనివాస రావు,గాత్రం భావన్నారాయణ నారాయణ ల ఆధ్వర్యంలో కేకును ఏర్పాటు చేసి సాయిబాబాతో కట్ చేయించారు.ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ సాయి బాబాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాలు కప్పి , పూలమాలతో, పూల బొకేలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో యడ్ల జయశీల రావు,ఆదిన బసవ పున్నయ్య, డొక్కు శ్రీనివాసరావు,వడ్లమూడి నాగేశ్వరరావు, కుందేటి బసవ కోట్లు,కౌతరపు శివ నాగేశ్వరరావు ల తోపాటు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు,సాయిబాబా అభిమానులు పాల్గొన్నారు. అనంతరం మండల పరిధిలోని పలువురు పార్టీ నాయకులు, సాయిబాబా అభిమానులు పలువురు విచ్చేసి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## అంగన్వాడి పిలుస్తోంది



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మూడు లేక నాలుగు సంవత్సరాల నిండిన పిల్లలను ప్రతి ఒక్కరిని అంగన్వాడి లో చేర్పించాలని సిడిపిఓ ఎం. అనసూ య తెలియజేశారు. అంగన్వాడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ అనసూయ ఆధ్వర్యంలో గురువారం నిజాంపట్నం పడమటి పాలెం అంగ న్వాడీ కేంద్రంలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్ర మంలో ఆమె మాట్లాడుతూ పి పి 1, పి పి 2 పుస్తకాలు వచ్చాయన్నారు. కార్యకర్తల ందరూ ప్రతిరోజు సిలబస్ ప్రకారం పిల్లలకు సంబంధిత అంశాలు అంగ న్వాడీ కార్యకర్తలు నేర్పిస్తారని మరియు ఆట పాట మాటల ద్వారా పిల్లలం దరికీ విద్య నేర్పిస్తారని ఈ సందర్భంగా అంగన్వాడి సేవలు ప్రతి ఒక్కరూ ఉప యోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వై జర్ ప్రసూనా, అంగన్వాడి కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, తల్లులు పాల్గొన్నారు.

## ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండలంలోని కార్మూరు-పల్లెకోన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం ఉచిత పాఠ్య పుస్తకాలు ప్రధానో పాధ్యాయులు ఈ.మునియ్య అధ్యక్షతన పంపిణి జరిగింది. పాఠ్యపుస్తకాల పంపిణి కార్యక్రమం లో జడ్పీటీసీ సభ్యురాలు టి.ఉదయ బాస్కరిబాలాజీ,పల్లికోన ఎంపీటీసీ సభ్యులు తిరుపతిబాబు,పల్లెకో న సర్పంచ్ వి.ప్రతాప్,పల్లెకోన మాజీ సర్పంచ్ రాయన ప్రసాధరావు,పాఠశాల విద్యాకమిటి చైర్మన్ శివకూమార్,శంకర్,పాఠశాల విద్యాకమిటి వైస్ చైర్మన్ పి.కుమారి మరియు ఉపాద్యాయుల సమక్షంలో పాఠశాల విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ జరిగింది.

## భారతి సిమెంట్‌కు కేటాయించిన సున్నపురాయి లీజులు రద్దు చేయాలి: వేల్పూరి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: జగన్ నిబంధనలకు విరుద్ధంగా 2024 లో భారతీ సిమెంట్ కు 744 ఎకరాల సున్నపురాతి గనులను అక్రమంగా కేటా యించారని, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని,కావున వెంటనే లీజు ను రద్దుచేయాలని సిఎం చంద్ర బాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాసరావు లేఖలో డిమాండ్ చేశారు.

# రోడ్లు వేయండి మహా ప్రభు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండల కేంద్రం నిజాంపట్నం మొగధారమ్మ కాలనీ వాసులకు ప్రభుత్వాలు మారినా ఆ కాలనీకి మౌలిక వసతులు కరువయ్యాయని మగధరమ్మ కాలనీ వాసులు ఆవే దన చెందుతున్నారు. వివరాల్లోకి వెళితే గత 20 సంవత్సరాలు నుం డి 60 కుటుంబాల వారు మండల కేంద్రం నడిబొడ్డులో నివసిస్తున్నప్పటికీ ఆ కాలనీకి రోడ్లు లేక చిన్నపాటి వర్షం వచ్చిన రహదారులు నీట మునిగి కాలనీ ప్రజలకు ఇబ్బందికరంగా మారుతుంది. గత రెండు రోజుల క్రితం రాత్రి సమయాల్లో కురిసిన వర్షానికి రహదారులు మునిగిపోయి చెరువుల తలపిస్తున్నాయి. ఆ నీరు బయటకు వెళ్లే సౌకర్యం లేక నీరు నిల్వ ఉండటంతో వృద్ధులకు, చిన్నపిల్లలకు అంటూ రోగాలు ప్రబలి ఆసుపత్రి వెళ్లే పరిస్థితి నెలకొంది. గత ప్రభుత్వంలో కొన్ని రహదారు లకు సిసి రోడ్లు వేసి మిగిలినవి వదిలేయడంతో అక్కడ నివాసం ఉంటున్న కుటుంబాల వారు సరైన సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నా మని వారు కలత చెందుతున్నారు. కూటమి ప్రభుత్వంలోనైనా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మరియు స్థానిక అధికా నాయకులు స్పందించి మా కాలనీకి సిసి రోడ్లు వేసి మమ్మల్ని ఆదుకుంటారని వారు కోరుచున్నారు.

## ముగిసిన సెలవులు.. ప్రారంభమైన బడులు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: వేసవి సెల వులు ముగిశాయని జూన్ 12వ తేదీ నుండి బడులు ప్రారంభం అయ్యాయని నిజాంపట్నం మండల ఎంఈఓలు ఆర్. శోభా చంద్, శేషు గోపాలం తెలిపారు. ఈ సందర్భంగా గురు వారం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు మరింత రుచికరమైన భోజనం ఏర్పాటు చేసింది. సన్న బియ్యంతో వండిన భోజ నం విద్యార్థులకు వడ్డించారు. పిల్లలకు పోషిక ఆహారం అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం నివారు అన్నారు. బడులు తెరిసిన రోజునే పాఠ్య పుస్తకాలు, దుస్తులు, షూ , బెల్టు, బ్యాగ్ అలా తొమ్మిది రకాలు పిల్లలకు కావలసిన వస్తువులను 100% బడులకు చేరాయని వారు చెప్పారు. బడులు తెలిసిన రోజే విద్యార్థులకు అందిం చారు. ఈ సందర్భంగా నిజాంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు కొరకు సన్న బియ్యంతో వండిన భోజనాన్ని ఎంఈఓ లు రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశా రు. అలాగే విద్యార్థులు భోజనాన్ని తిని ఆనం దాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల ప్రధానో పాధ్యాయులు శ్రీమన్నారా యణ ఉన్నారు.

## వరి వంగడాల సేద్యంతో అధిక దిగుబడులు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: నూతనంగా ఆవిష్కృతమవు తున్న వంగడాల సేద్యంతో రైతులు అధిక దిగుబడులు పొందవచ్చునని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ శోభా రాణి తెలియజేశారు. గురువారం స్థానిక పశు వైద్య కేంద్రంలో రైతుల తో సమావేశం నిర్వహిం చారు. వికసిత కృషి సంకల్ప అభి యాన్ కార్యక్రమంలో భాగంగా ఆచార్య ఎన్జీర ంగా వ్యవసాయ శ్రీ విద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దన్నా రు.శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవి ద్యాలయం సంచాలకులు డాక్టర్ శోభారాణి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ,రైతులు నూతన ఆవిష్కర ణకు సమయత్వం కావాల్సిన అవసరం ఉంద న్నారు,నాటు కోళ్లు,పుట్టగొడుగుల పెంపకం వంటి వాటిపై రైతులు దృష్టి సారించాల్సిన అవ సరం ఉందన్నారు.ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు అందజేశారు.ఈ కార్యక్రమ ంలో డాక్టర్ ఎం యుగంధర్ కుమార్, డాక్టర్ శివ శంకర్ తదితరులు ప్రసంగించారు.ఈ సం దర్భంగా రైతులకు పలు సూచనలు అందించి వీడియో ద్వారా అవగాహన కల్పించారు. వ్యవ సాయ శాఖ అధికారులు రైతులు పాల్గొన్నారు.



## పౌర్ణమి సామూహిక హారతులు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: జేష్ఠ శుద్ధ పౌర్ణమి ఏరువాక పౌర్ణమి సందర్భంగా సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్య ంలో అద్దేపల్లి రామాలయాలలో ఏరువాక పౌర్ణమి రోజు పంట పొలాల్లో పనులు ప్రారంభించుకొని రైతులందరూ కూడా పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని సామూహిక హారతులు సమర్పించి భజన సంకీర్తన లు చేశారు. మహిళా కన్వీనర్ బుర్లె అరుణకుమారి మాట్లాడుతూ దీపం పరబ్రహ్మ స్వరూపం అని సామూహిక హారతులు వల్ల సైన్స్ పరంగా కూడా వాతావరణ చెడు క్రిములు చనిపోయి వాతావరణ సమతుల్యం ఏర్పడుతుందని ఆరోగ్యపరంగా నాసికా రంధ్ర కంటి వ్యాధులు తొలుగుతాయని దృష్టి దోషములు తొలగి స్వామి వారి అనుగ్రహం కలిగి అందరికీ శుభం కలుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమం ధర్మ ప్రచారకులు జంజనం హేమశంకరరావు, చింతల మురళీకృష్ణ,వేల్పూరు శ్రీనివాసరావు,పడమట వెంకటేశ్వరరావు,పొన్నపల్లి సత్యనారాయణ, పసుపులేటి సుభాషిని,శ్రీలక్ష్మి,వేల్పూరి మాధవి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం



అద్దంకి, మేజర్‌న్యూస్: చిన్నారుల మెదడుపై వత్తిడి పడకుండా చేయడమే అంగన్వాడీ కేంద్రాల లక్ష్యమని కొరిశపాడు సీడీపీవో డి. కృష్ణకుమారి అన్నారు. గుర్రా లకాలనీ అంగన్వాడీ కేంద్రం వద్ద సామూహిక అక్షరా భ్యాసం కార్యక్రమం గురువారం జరిగింది. ఈసందర్భంగా సూపర్వైజర్ రమాదేవి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన సీడీపీవో మాట్లాడుతూ కంటితో చూడ టం, చేతితో రాయడం వలన చిన్నారుల మనసు ఆహ్లాదక రంగా ఉంటుందన్నారు. అద్దంకి, కొరిశపాడు, జే.పంగు లూరు, అద్దంకి పురపాలక సంఘాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ప్రార ంభించినట్లు చెప్పారు. బిడ్డ ఎదుగుదలకు సంబందించి శారీరక, మానసికాభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు దోహదం చేస్తాయన్నారు. నూతన విద్యాసంవత్సరంలో పుస్తకాలు వచ్చాయని వాటిని అన్ని కేంద్రాలకు చేరుస్తామ న్నారు. ఈనెల 17వ తేదీ చిన్నారుల తల్లులతో ప్రదర్శన నిర్వహిస్తున్నామని, ఆయాలకు మంచి శిక్షణ అలవరు స్తున్నట్లు వివరించారు. ముందుగా చిన్నారులను కూర్చోబె ట్టుకొని అక్షరాలు దిద్దించారు. అనంతరం తల్లులతో కలిసి బిడ్డలను సీడీపీవో ఆశీర్వదించారు. అంగన్వాడీ ఉపాధ్యా యులు అనంతలక్ష్మి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.







# ఏడాది సుపరిపాలనలో.. అభివృద్ధి దిశగా అద్దంకి

అద్దంకి, మేజర్‌న్యూస్: రాష్ట్ర స్థాయిలో కీలకమైన విద్యుత్ శాఖను తనదైన రీతిలో ముందుకు నడిపిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ తన సొంత నియోజకవర్గమైన అద్దంకిని ఏడాది కాలంలో అభివృద్ధిలో పరుగులు పెట్టించారు. రూ.251.69 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాల ఫలితాలను మంత్రి గొట్టిపాటి అద్దంకి ప్రజలకు అందించారు. నియోజకవర్గంలో వాడ వాడలా కమ్యునిటీ హాళ్లు, సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణాలను చేపట్టారు. అంతేగాక విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ నియోజకవర్గంలోని సంక్షేమ వసతిగృహాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేశారు. అంతేగాక కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో కూడా బాలికలకు వసతి గృహాలను నిర్మించారు. విద్యకు బాలికలు దూరం కాకుండా విద్యార్థినీలకు సైకిళ్లను అందజేశారు. కేవలం ప్రభుత్వం నుంచి మాత్రమే సాయం ఆశించక, తనదైన శైలిలో సీఎస్ఆర్ నిధులను కూడా నియోజకవర్గంకు తీసుకొచ్చి అభివృద్ధిని పరుగులు పెట్టించాడు జన నాయకుడు గొట్టిపాటి. ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా మంత్రి గొట్టిపాటి గురువారం అద్దంకి నియోజకవర్గ పరిధిలోని సంతమాగులూరు, జె.పంగలూరు మండలాల్లో పర్యటించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసిన మంత్రి గొట్టిపాటి... అనంతరం జె.పంగలూరు మండలం ముప్పవరం గ్రామంలో రూ.20 లక్షల ఉపాధి హామీ నిధులతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ లను ప్రారంభించారు. ఆ తరువాత లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన తోపుడు బండ్లు 16 మంది చిరు వ్యాపారులకు అందించారు. అదే విధంగా సంతమాగులూరు మండలం సజ్జాపురం గ్రామంలోనూ పర్యటించిన మంత్రి, రూ.1.20 కోట్లతో నిర్మించిన బీటీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు, ఎల్ఓసీలను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఏడాది కాలంగా కూటమి ప్రభుత్వ హయాంలో జరిగిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అద్దంకి ప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన విజన్ 2047 తోనే స్వర్ణాంధ్రప్రదేశ్ సాధ్యమని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.






## కూటమితో ఊరట

దార్శనిక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వ ఏడాది సుపరిపాలనలో కేవలం అద్దంకి నియోజకవర్గంలోనే రూ.251.69 కోట్లతో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రజలందరూ ప్రత్యక్ష నరకం చూశారని తెలిపారు. అమరావతి రాజధాని ప్రాంతంలో గతంలో టీడీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను కూడా నాశనం చేశారని చెప్పారు. రోడ్లను కూడా తవ్వేసి, గ్రావెల్ అమ్ముకున్న నీచమైన చరిత్ర వైసీపీ నాయకులదని విమర్శించారు. అభివృద్ధి జరగనీయకుండా, పెట్టుబడిదారులను భయభ్రాంతులకు గురిచేసి రాష్ట్రం నుంచి తరిమేశారని గొట్టిపాటి ఆరోపించారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క కిలోమీటర్ రోడ్డు వేయకుండా, కనీసం మరమత్తులు చేయకుండా ప్రజలను నానా ఇబ్బందులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన విధ్వంసం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇప్పుడిప్పుడే వికాసం వైపుగా అడుగులు వేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంతో ఊరట పొందు తున్నారన్న మంత్రి, ప్రస్తుతం ప్రశాంత వాతావరణంలో ప్రజలందరూ అభివృద్ధి, సంక్షేమం దిశగా పయనిస్తున్నట్లు స్పష్టం చేశారు.

## మోడల్ నియోజకవర్గంగా అద్దంకి

ఒక్క ఏడాదికాలంలోనే అద్దంకి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో రూ.251.69 కోట్లతో వివిధ అభివృద్ధి, సంక్షేమ పనులను పూర్తి చేసినట్లు మంత్రి వివరించారు. మొత్తంగా 832 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసీ చెక్కులను అందించామన్నారు. అదే విధంగా సుమారు 550 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలకు సీఎస్ఆర్ కింద ఉచితంగా సైకిళ్లను అందించామని, అద్దంకి నియోజకవర్గం మొత్తం మీద మరో 10,000 మంది బాలికలకు త్వరలోనే కొత్త సైకిళ్లను అందిస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా రూ.3.84 లక్షల తో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. 42 మంది దివ్యాంగులకు ఉచితంగా ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు ఇప్పటికే పంపిణీ చేశామని త్వరలోనే మరో 100 మందికి అందిస్తామని చెప్పారు. 300 మందికి పైగా తోపుడు బండ్లను చిరు వ్యాపారులకు ఇచ్చామని చెప్పారు. మేదరమెట్ల గ్రామంలో 374 మంది ఎస్టీ కుటుంబాలకు శాశ్వత నివాస హక్కు పత్రాలను అందించడం, దేవాలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం, వివిధ సామాజిక వర్గాల ఉపయోగార్థం కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే అద్దంకి నియోజకవర్గాన్ని మోడల్ నియోజవర్గంగా అభివృద్ధి చేసే క్రమంలో పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న సీఎం చంద్రబాబుకు నియోజకవర్గం తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## అన్ని వర్గాలకు కూటమితోనే న్యాయం

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, కాపు, ఈబీసీ వర్గాలన్నింటికీ కూటమి ప్రభుత్వంలోనే న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎస్సీ సామాజిక వర్గానికి సంబంధించి ప్రాసంగులపాడు, పమిడిపాడు, కుంకుపాడు, మోదేపల్లి, ఛూదవాడ, కొమ్మినేనివారిపాలెం, కొండమూరు, ఏల్చూరు, రావినూతల, తక్కెళ్లపాడు, నాగులపాడు గ్రామాల్లో రూ.2.99 కోట్లతో వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. బీసీ సామాజిక వర్గానికి సంబంధించి రూ.40 లక్షలతో పంగలూరు, టీ.కొప్పెరపాడులో అభివృద్ధి పనులు చేశామన్నారు. అదే విధంగా కొమ్మాల పాడులో కాపు సామాజిక వర్గానికి కూడా రూ.50 లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. వీటితో పాటు కోట్లాది రూపాయలతో నియోజకవర్గంలో ప్రజలందరికీ ఉపయోగపడే ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టినట్లు ఆయన తెలిపారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలో కొత్తగా 13233 కేవీ సబ్ స్టేషన్‌తో పాటు 10 సబ్ స్టేషన్లు మంజూరు చేసినట్లు చెప్పిన మంత్రి గొట్టిపాటి, మొత్తంగా రూ.82 కోట్లతో విద్యుత్ పనులు చేపట్టామని వెల్లడించారు.

**పోయినవి**

ప్రకాశం జిల్లా, ఒంగోలు టౌన్, గోపాలనగరం, 1వ లైను, డోరు నెం. 39-5-21 రులో నివాసం - పావులూరి శ్రీనివాస రావు గారి కుమారుడు పావులూరి హరి కిరణ్ అను నేను ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా తే.07-06-2024 దిన బెల్లం శ్రీనివాసరావు గారి వద్ద విక్రయం పొంది ఒంగోలు సబ్.రి. వారి ఆఫీసులో 1వ పుస్తకం, దస్తావేజు నెం. 29077/2024 రుగా రిజిష్టరు చేయించియుండగా నేను తే. 10-06-2025 దిన ఒంగోలు కర్నూల్ రోడ్డులో గల జిరాక్స్ షాపు నందు జిరాక్స్ తీయించుకుని బైక్పై వెళ్ళుచున్న సమయములో దస్తావేజు నెం. 29077/2024 రు గల దస్తావేజు జారి పడి పోయినది. కావున ఎవరికైననూ దొరికిన యెడల సెల్ నెం. 9502077232 తెలియజేయగలరు.

ఇట్లు
**పావులూరి హరికిరణ్,
గోపాలనగరం, 1వ లైను,
ఒంగోలు టౌన్, ప్రకాశం జిల్లా.
సెల్ నెం : 9502077232**





# ఇచ్చిన హామీ ప్రకారం 'తల్లికి వందనం'

## షైనింగ్ స్టార్స్ అవార్డులతో పేద విద్యార్థులకు ప్రోత్సాహం
## ఏడాదిలోనే విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలకు మంత్రి లోకేష్ నాంది
## మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
## సన్న బియ్యంతో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించిన మంత్రి

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ప్రకాశం జిల్లా సింగరాయ కొండ మండలంలోని మూలగుంటపాడు ప్రభుత్వ పాఠశాలలో గురువారం నాడు సాంఘిక మంత్రి సన్నబియ్యంతో మధ్యాహ్నం భోజన పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు విలువలతో కూడిన విద్యతో పాటు నాణ్యమైన ఆహారాన్ని అందించడంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వం సన్న బియ్యంతో అన్నం పెడతామని చెప్పి పేదల ఆశలకు సున్నం పెట్టారని దుయ్యబట్టారు. నారా లోకేష్ విద్యాశాఖ మంత్రి అయ్యాక విద్యా వ్యవస్థలో నూతన సంస్కరణలు తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచారన్నారు. విద్యా సంవత్సర ప్రారంభానికి ముందే ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలు పంపిణీ చేసి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా సౌకర్యాలు కల్పించారని కొనియాడారు. ప్రాథమిక పాఠశాలలతో పాటు జూనియర్ కళాశాలలో కూడా మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టారన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం తల్లికి వందనం పథకం అమలు చేశామన్నారు. షైనింగ్ స్టార్స్ అవార్డులతో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రూ.20వేల ప్రైజ్‌మనీతో ప్రోత్సహిస్తూ వారిలో సాధించాలనే పట్టుదలను పెంచుతున్నామని మంత్రి స్వామి పేర్కొన్నారు.

# ఏడాది పాలనలో సంక్షేమం, అభివృద్ధిని సాధించాం: ఎమ్మెల్యే

చీరాల, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వ పాలనకు ఏడాది పూర్తి అయిన సందర్భంగా ఎమ్మెల్యే మాలకొండయ్య ఆధ్వర్యంలో అధికారులు, కూటమి శ్రేణులు ర్యాలీగా బయలుదేరి ఎన్టీఆర్ గారి విగ్రహం పూలమాలలు వేసి నివాళు లర్పించారు. బస్టాండ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన బహిరంగసభలో కేక్ చేసి.. ఏడాది పాలనలో ప్రభుత్వం రాష్టం లో తీసుకోచ్చిన విప్లవాత్మక మార్పులు, సంక్షేమంపై ఎమ్మెల్యే మాలకొండయ్య కూలం కషంగా వివరించారు. గత ఐదేళ్ల అంధకారాన్ని తొలగించి, ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పుతో కూటమి అధికారంలోకి వచ్చిందన్న ఎమ్మెల్యే చెప్పారు. ఈ ఏడాది





కాలంలో సీఎం చంద్రబాబు నాయుడు దిశానిర్దేశంలో రాష్ట్ర అభివృద్ధికి పునాదులు వేసారన్నారు.రైతు రుణ మాఫీ, పింఛన్ పెంపు, ఉజ్వల విద్య, బిజినెస్ హబ్‌లతో ఉద్యోగావకాశాలు... ఇలా ప్రతి వర్గానికీ సంక్షేమాన్ని అందించేందుకు కట్టుబడి పనిచేస్తున్నామని చెప్పారు. చీరాల నియోజకవర్గంలో కూడా అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తుందని.. ప్రధానంగా నియోజకవర్గంలో రూ.160కోట్ల అభివృద్ధి పనులు చేసామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామన్న ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ అధికార ప్రతినిధి మద్దూలూరి మహేంద్రనాథ్, ఏఎంసి చైర్మన్ కౌతవరపు జనార్దన్ రావు, ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, ఎమ్మార్వోలు గోపికృష్ణ, పార్వతి, కమిషనర్ అబ్దుల్ రసీద్, టిడిపి సీనియర్ నాయకులు సిద్ది బుచ్చేశ్వరరావు, మెప్మా సీఎంఎం డీసీహెచ్ కొండయ్య, కౌన్సిలర్లు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



## అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై తీవ్ర విచారం - మాజీ మంత్రి శిద్దా

దర్శి, మేజర్‌న్యూస్: అహ్మదాబాద్ సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు విచారం వ్యక్తం చేశారు. విమాన ప్రమాద బాధితులకు ప్రగాఢ సానుభూతి, మృతులకు సంతాపం ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయి వారి ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్న ట్లు శిద్దా తెలి పారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవా లని కోరుకుంటున్నట్లు శిద్దా రాఘవ రావు ఒక ప్రకటనలో తెలిపారు.

## పోలేరమ్మ ఆలయం చుట్టూ ఊరేగింపు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామే పల్లి గ్రామంలో వెలిసి ఉన్న పోలేరమ్మ దేవస్థానం ఆలయ ంలో ఏరువాక పోలేరమ్మ ఆలయంలో తిరునాళ్ల సందర్భం గా అమ్మవారిని ఊరేగింపు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేపట్టారు. భక్తులు అమ్మవారి ఊరేగింపులో అధిక సంఖ్య లో చేరుకుని తీర్థప్రసాదాలు స్వీకరించినట్టు ఆలయ కార్యని ర్వాణా అధికారి వై.బైరాగి చౌదరి ఆధ్వర్యంలో చేపట్టారు.

## చంద్రన్న పాలనలో పేదలు సుభిక్షం



ఒంగోలు, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం అధికార ంలోకి వచ్చి ఏడాది అవ్వుతున్న సందర్భంగా మద్దిపాడు గ్రామంలో మండల నాయకులు ఏర్పాటు చేసిన విజయో త్సవ కార్యక్రమంలో పాల్గొన్ని కేక్ కటింగ్ నిర్వహించి స్వీట్స్ అందచేశారు. అనంతరం నూతన పెన్షన్‌లను లబ్ధిదా రులకు సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదగా తల్లికి వం దనం కింద తల్లుల ఖాతాలో 15000 వేల రూపా యలు వెయ్యనున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు గారు, మాజీ సర్పంచ్ ఉప్పుగుండూరి నాగేశ్వరావు గారు, మండవ రంగా రావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మందపల్లి శ్రీనివా సరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు రఘు, సెక్రటరీ రామలి ంగం, ఎస్సి సెల్ అధ్యక్షులు ప్రభాకర్, క్లస్టర్ ఇంచార్జి దేవబత్తిన ప్రసాద్, అజయ్, యూనిట్ ఇంచార్జి శివ కృష్ణ, మండల నాయకులు, నాయకులు పాల్గొన్నారు.



## ఏడాది పాలనలో అభివృద్ధి పరుగులు







సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవ్వుతున్న సందర్భంగా సంతనూతలపాడు పి.గుడిపాడు గ్రామంలో విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో 25 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్స్, సైడ్ కాలువలను ప్రారంభించి అనంతరం కేక్ కటింగ్ చేసి విద్యార్థులకు స్కూల్ కిట్స్‌లను సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాక్షసపాలన పోయి ఇది సూపరిపాలన స్వర్ణంధ్రప్రదేశ్ ఇది ప్రభుత్వం ఏర్పడింది అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదగా తల్లికి వందనం కింద తల్లుల ఖాతాలో రూ.15వేలు వెయ్యనున్నారు అని అన్నారు. స్కూల్ ఓపెనింగ్ సందర్భంగా నారా లోకేష్ ఆదేశాల మేరకు విద్యార్థులకు స్కూల్ కిట్‌లను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సురేష్, పంచాయతీ రాజ్, డిఇ కృష్ణ మోహన్, మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ ఎంపిడివోగా జెసిహెచ్ చెన్నారావు



కొమరోలు, మేజర్‌న్యూస్: కొమరోలు మండల డిప్యూటీ ఎంపీడీవోగా జెసిహెచ్ చెన్నారావు జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గత ఐదు సంవత్సరాలుగా గిద్దలూరులో డిప్యూటీ ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహిస్తూ సాధారణ బదిలీలలో కొమరోలుకు బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు ఇవ్వడంతో కొమరోలు డిప్యూటీ ఎంపీడీవో గా రిపోర్ట్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గతంలో ఇంచార్జి డిప్యూటీ ఎంపీడీవో గా పనిచేసిన డి బ్రహ్మయ్య బదిలీపై వచ్చిన చెన్నారావుకు బాధ్యతలు అప్పగించి యధావిధిగా కొమరోలు గ్రేడ్ వన్ కార్యదర్శిగా కొనసాగనున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు మాట్లాడుతూ తాను వీడిఓగా, పంచాయతీ కార్యదర్శిగా కొమరోలు పనిచేసిన అనుభవం ఉందని అలాగే ప్రస్తుతం డిప్యూటీ ఎంపీడీవో గా ఇక్కడికి బదిలీపై రావడం జరిగిందని, సిబ్బంది అందరూ కూడా గతంలో కలిసి పనిచేసిన అనుభవం ఉన్నందున, అందరి సహకారంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు బాధ్యతగా పనిచేసి, ప్రజలకు పంచాయతీలలో సమస్యల పరిష్కారానికి ప్రయత్నించి కృషి చేస్తానని తెలియజేశారు. అనంతరం మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు నూతన డిప్యూటీ ఎంపీడీవోకు స్వాగతం పలుకుతూ ఘనంగా సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనాథ్ ,చంద్రశేఖర్ రెడ్డి, ఎం ఆర్ సి, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## ఏజిబిటెక్ కళాశాలలో ఘనంగా కాలేజ్ డే హాస్టల్ డే



బాపట్ల, మేజర్‌న్యూస్: డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల నందు కాలేజీ డే హాస్టల్ డే సెలబ్రేషన్స్ను జ్యోతి ప్రజ్వలన చేసి డాక్టర్ ఆర్ శారద జయలక్ష్మి దేవి వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎన్ జి రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ ప్రారంభించారు. ఈ కార్యక్రమ మునకు ఎంసి రాజమోహన్ జనరల్ మేనేజర్ ఎపి స్టేట్ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ వారు మాట్లాడుతూ మనదేశంలో ఉన్న వివిధ సెంటర్ ఫామ్ మిషనరీ ట్రైనింగ్ అండ్ టెస్టింగ్ యూనిట్ ఇన్స్టిట్యూట్ బుదినే మధ్య ప్రదేశ్, సదరన్ రీజియన్ ఫార్మేషనరీ ట్రైనింగ్ టెస్టింగ్ ఇనిస్ట్యూట్ గార్లదిన్నె ఏపీ, నార్తర్న్ ఇంప్లిమెంట్ టెస్టింగ్ ఇనిస్ట్యూట్ హర్యానా, విద్యార్థులు జాయిన్ అయితే భవిష్యత్తు బాగుంటుందన్నారు.



## ఘనంగా ఏడాది పాలనపై టిడిపి నేతలు సంబరాలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: టిడిపి ప్రభుత్వం వచ్చి ఏడాది అయిన సందర్భంగా గురువారం మండల పరిధిలోని గ్రామాలలో సంబరాలు జరుపుకున్నారు. ఇదేవిధంగా మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ ఏలూరి రాంబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి టిడిపి ఏడాది పాలనపై సంబరాలు కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పం చ్ ఏలూరి రాంబాబు మాట్లాడుతూ ఎన్నికల సమయాల్లో ఇచ్చిన వాగ్దానాలు త్వరలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అనగా సూపర్ సిక్స్ పథకా లు అందుతాయని అధైర్య పడకండి అని ఆయన తెలిపారు. రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర మానిటింగ్ బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, కొండేపి నియోజకవర్గం ప్రత్యేక దృష్టి అభివృద్ధి కార్యక్రమాలపై త్వరలో చేపడతారని మరోసారి కామేపల్లి మాజీ సర్పంచ్ ఏలూరి రాంబాబు ఈ సందర్భంగా తెలిపారు.

## మండలంలో సుపరిపాలన విజయోత్సవ సభ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు మన జాతీయ నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాలుగవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేసిన సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ గడిసిన సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసే ప్రక్రియ లో ముందుకు వెళుతూ సంక్షేమం ఒకవైపు అభివృద్ధి ఒకవైపు రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నంలో ఒక శకం ముగిసిందని రాబోయే నాలుగు సంవత్సరాలలో మరెన్నో పథకాలను పూర్తి చేసి తెలుగు ప్రజల మన్నులను పొందుతారని అన్నారు. కనిగిరి నియోజకవర్గంలో పరు గులు పెట్టిస్తున్నారని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్య దర్శి మురహర నరసయ్య, మండల నాయకులు సర్పం చులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.






# 'బ్రిలియంట్ ఎడ్యుకేషన్ మెగా ఫెయిర్'ను సద్వినియోగం చేసుకోవాలి

## మెగా ఫెయిర్‌లో ఎంపి మాగుంట, కలెక్టర్ అన్సారియా

### లక్కీ డ్రా విజేతలకు ల్యాప్‌టాప్‌లు అందజేత



ఒంగోలు, మేజర్ న్యూస్: ఇంటర్మీడియట్ అయినతర్వాత దేశ విదేశాల్లో ఎలాంటి కోర్సులు ఉన్నాయి, ఏ కోర్సుకు ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయి తదితర విషయాలను విద్యార్థులు తెలుసుకు నేందుకు ఇలాంటి ఎడ్యుకేషన్ మెగా ఫెయిర్ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. గురువారం ఒంగోలు నగరంలోని ఏ1 కన్వెన్షన్ సెంటర్‌లో బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ వారి ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన బ్రిలియంట్ ఎడ్యుకేషన్ మెగా ఫెయిర్ -2025 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ముఖ్యఅతిధిగా పాల్గొని ఈ సందర్భంగా వివిధ విశ్వవిద్యాలయాలు ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ ప్రకాశం జిల్లాలో విద్యార్థులకు ఉపయో గపడేలా ఇలాంటి కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ వారిని అభినందిస్తూ ఇలాంటి విద్యా కోర్సుల అవగాహన కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయుక్తంగా ఉంటాయన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు పార్లమెంట్‌సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ బ్రిలియంట్ సంస్థ వారు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమైనదని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మన జిల్లా విద్యార్థులు ప్రపంచం నలుమూలల తమ జిల్లా ఖ్యాతిని చాటి చెప్పాలని అది కూడా బ్రిలియంట్ సంస్థ ద్వారా అయితే మరీ బాగుంటుందని ఉద్బోధించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత ల్యాప్ టాప్ లక్కీ డ్రా తీసి, విజేతలకి అందచేశారు. ఈ సందర్భంగా బ్రిలియంట్ సంస్థ కొంత మందికి అందించనున్న ఉచిత కంప్యూటర్ శిక్షణకి సంబంధించిన పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ చైర్మన్ డా. డా ఎస్.కె న్యామత్, మేనేజింగ్ డైరెక్టర్ తౌహేరా, బ్రిలియంట్ సంస్థ కోర్స్ కో-ఆర్డినేటర్ కోటేశ్వరరావు, ఈవెంట్ మేనేజర్ నాగార్జున, క్రిస్ కళాశాల, కెఎల్ విశ్వవిద్యాలయం, వివిఐటి, విజ్ఞాన్ యూనివర్సిటీ, తదితర యూనివర్సిటీలకు చెందిన ప్రతినిధులు, సుమారు 2000 మంది విద్యార్థులు పాల్గొన్నారు.




# అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నా: ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి,మేజర్ న్యూస్ :కనిగిరి నియోజకవర్గం అభివృద్ధిలో పయనించేలా నిరంతరం కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు .కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా కనిగిరిలో కూటమి శ్రేణులు ఉత్సాహంగా ఈ వేడుకను జరిపాయి. ప్రజాపాలనకు ఏడాది పూర్తయిన సందర్భంగా నాయకులు,కార్యకర్తలతో కలసి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కేక్ కట్ చేసి పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ,ప్రధాని నరేంద్ర మోదీ, అందిస్తున్న భాగస్వామ్య సహకారంతో ఏర్ప డిన ఈ కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం, అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలోనే తొలిసారిగా కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో కంగారు మదర్ కేర్ ఏర్పాటు చేయడం, ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దడం జరిగిందన్నారు.



కూటమి ప్రభుత్వ పాలనలో నడికుడి - శ్రీకాళహస్తి రైల్వేలైన్ పనులు వేగవంతంగా జరుగు తున్నాయన్నారు. బైపాస్ రహదారి, పైపులైన్ మరమ్మతులు, పంపు సెట్‌లు, ఉచిత కుట్టుమిషన్లు పంపిణీ, క్యాన్సర్, కంటి వైద్య శిబిరాలు, మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు, రైతుబజార్, ట్రిపుల్ ఐటీ, గన్నవరం బ్రిడ్జి పునఃప్రారంభం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తొలి ఏడాదిలో నిర్వహించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ఓ బ్రోచర్‌ను స్థానిక నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి విడుదల చేశారు. అనంతరం జడ్పి (బాలికల) హై స్కూల్‌లో పియంశ్రీ నిధులు 23.10 లక్షలతో ఏర్పాటు చేసిన నూతనంగా గ్రంధాలయం ను ఎమ్మెల్యే ప్రారంభించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం విద్యాధికారులతో పరిశీలించి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి ,యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, మండల పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, పిచ్చాల శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి రాచమళ్ళ శ్రీనివాసులురెడ్డి, నాయకులు ఐవి నారాయణ, దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, ఎమ్ చెంచిరెడ్డి, చింతలపూడి తిరుపాలు, బుల్లా బాలబాబు, ఈర్ల కిషోర్, రిజ్వాన్, షేక్ షరీఫ్, గోనా ప్రతాప్ ,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నీటి సమస్య లేకుండా చర్యలు

## నవోదయ విద్యాలయంలో రూ 79 లక్షల వ్యయంతో వాటర్ పైప్‌లైన్

### ప్రారంభోత్సవంలో ఎంపి మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల, జిల్లా కలెక్టర్ అన్సారియా



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జవహర్ నవోదయ విద్యాలయ విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సౌకర్యాలను కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి అన్నారు. ఒంగోలులోని జవహర నవోదయ విద్యాలయానికి సంబంధించి రూ 79 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ పైప్ లైనును గురువారం ఉదయం ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్‌రావు, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాతలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి విలేకరులతో మాట్లాడుతూ జవహర్ నవోదయ విద్యాలయ విద్యార్థులు ఎంతో కాలంగా నీటి సమస్యను ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఈ సమస్య పరిష్కారానికి ఢిల్లీలోని జవహర్ నవోదయ విద్యాలయ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. 8 నెలల కిందట ఒంగోలులోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నుంచి ప్రత్యేకంగా నవోదయ విద్యాలయానికి పైప్ లైన్ నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ రోజు ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. దీనితో నవోదయ విద్యార్థులకు నీటి సమస్య తీరుతుందన్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి త్వరలో ఆర్.ఓ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం చేపట్టిన ఈ పథకం పనులను యుద్ధప్రాతిపదికన చేయడం జరిగిందన్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి కూడా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల చదువు పట్ల ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ విద్యా సంస్థల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు, కార్పొరేటర్ సురేష్, ప్రిన్సిపాల్ శివరామ్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కళ్యాణ వేంకటేశ్వరస్వామి వార్షికోత్సవం



సంతమాగులూరు మేజర్ న్యూస్ : మండలంలోని వెల్లల చెరువు గ్రామంలో వేంచేసియున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఘనంగా నిర్వహించుకున్నారు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు అలంకారాలు నిర్వహించి ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## శుభ కార్యక్రమానికి హాజరైన శిద్దా సుధీర్

దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలో జరిగిన శుభ కార్యక్రమానికి మాజీ మంత్రి శిద్దా రాఘవరావు తనయుడు మాజీ టిడిడి డైరెక్టర్ శిద్దా సుధీర్ హాజరయ్యారు. దర్శి మునిసిపల్ వైస్ చైర్మన్ గర్నపూడి స్టివెన్ మనుమరాలు వర్ణిక పుష్పాలంకరణ వేడుక లో పాల్గొని చిన్నారిని యువనేత పారిశ్రామిక వేత్త శిద్దా సుధీర్ కుమార్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ స్టీఫెన్, బో గ్గవరపు సుబ్బారావు, తాతపూడి తెల్లయ్య పాల్గొన్నారు.




## విమాన ప్రమాదంపై దిగ్భ్రాంతి

### - మృతుల కుటుంబాలకు ఎంపి మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల సంతాపం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదంపై ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, శాసన సభ్యులు దామచర్ల జనార్థన్‌లు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. గురువారం మధ్యాహ్నం 1.43 గంటలకు అహ్మదాబాద్ వద్ద 825 అడుగుల ఎత్తులో ప్రయాణిస్తున్న విమానం ప్రమాదానికి గురై కుప్ప కూలడం దురదృష్టకరమన్నారు. విమాన ప్రమాద ఘటన హృదయ విదారకమన్నారు. బాధితులకు ఆత్మస్థైర్యాన్ని ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈ విమానంలో మొత్తం 242 మంది ప్రయాణిస్తుండగా అందులో 133 మంది మరణించినట్లు ప్రాథమిక సమాచారమన్నారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అలాగే క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, సహాయక చర్యలు నిజంగా నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# బైక్ ర్యాలీతో కదంతొక్కిన పసుపు సైన్యం

మార్కాపురం, మేజర్‌న్యూస్: ఎన్డీఏ పాలనలో నారా చంద్రబాబు నాయుడు సంవత్సరం పూర్తయిన సందర్భంగా మార్కాపురం పట్టణంలో మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి సారధ్యంలో నిర్వహించిన బైక్‌ర్యాలీ పసుపు సైన్యం కదం తొక్కారు. ఈ బైక్‌ర్యాలీ పట్టణంలోని అల్లూరు పోలేరమ్మ దేవస్థానం నుండి సప్తగిరి లాడ్జి సెంటర్ వరకు నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీ మార్కాపురం పట్టణంలో మునుపెన్నడు లేని విధంగా దాదాపు 3000 బైక్‌లతో నిర్వహించారు. ఈ సందర్భంగా సప్తగిరి లాడ్జి సెంటర్‌లో శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ప్రసంగించారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ప్రజలను వైసిపి ప్రభుత్వం వేధించిందని ఇప్పుడు సాక్షి యాజమాన్యం మహిళలను వేశ్యలగా చిత్రీకరించారని రైతు మహిళలు వేశ్యలయితే మీ మహిళలు ఏంటని ప్రశ్నించారు. గ్రామాల్లో వచ్చే నాలుగు సంవత్సరాలలో ప్రతిరోడ్డును సీసీ రోడ్లు వేస్తానని పారిశ్రామికంగా ఈ



ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. అనంతరం ఎన్డీఏ పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన నియో జకవర్గం ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్, బిజెపి ఇంచార్జ్ పివికృష్ణారావు, అన్నిమండలాల తెలుగు దేశం నాయకులు కార్యకర్తలు, జనసేన నాయకులు కార్యకర్తలు, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## మహిళకు వైద్యం కోసం ఎమ్మెల్యే కందుల చేయూత



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మార్కాపురం పట్టణంలో ఒక వృద్ధురాలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతుండగా, ఆమె శాసనసభ్యులైన కందుల నారాయణరెడ్డిని స్వయంగా తన నివాసంలో కలిసింది. తన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని తెలిపిన ఆమెకు ఎమ్మెల్యే నారాయణరెడ్డి మానవతా దృక్పథంతో స్పందించారు. వృద్ధురాలి సమస్యను గమనించిన ఎమ్మెల్యే, ఆమెను ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి (జిజిహెచ్)లో చేర్పించాలని ఆసుపత్రి సిబ్బందికి ఫోన్ ద్వారా తెలియజేశారు. వెంటనే సిఫారసు లేఖను అందించి, ఆమెకు అవసరమైన అన్ని వైద్య సహాయాలను అందజేయాలని సూచించారు. అంతేకాదు, “మీకు ఎలాంటి అవసరం వచ్చినా ఎప్పుడైనా నన్ను సంప్రదించండి” అని ఎమ్మెల్యే ధైర్యం చెప్పి తన మొబైల్ నెంబర్ తో పాటు తన వ్యక్తిగత సహాయకుడి (పిఏ) ఫోన్ నెంబర్ కూడా అందజేశారు. “ప్రజలకు సేవ చేయడమే నా కర్తవ్యం, ఎల్లవేళలా అందుబాటులో ఉంటాను” అని ఎమ్మెల్యే ఆమెకు భరోసా ఇచ్చారు.

## ఈపూరుపాలెంలో కూటమి శ్రేణుల సంబరాలు



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల మండలంలో ఈపూరుపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని మార్కెట్ సెంటర్ నందు కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం అయిన శుభ సందర్భంగా చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆదేశానుసారం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు అందరి సమక్షంలో కేక్ కటింగ్ మరియు స్వీట్లు పంచి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ పాలనల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టీడీపీ పార్టీ బాపట్ల పార్లమెంట్ అధి కార ప్రతినిధి గుద్దంటి చంద్రమౌళి, గుర్రం వెంకటేశ్వర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు అందే ఉమామహేశ్వరరావు , అవ్వరు సాంబయ్య, గంజి పురుషో త్తం, విన్న కోట జగదీష్, ఆకురాతి ఏడుకొండలు, కూర్మాల. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## వేమూరు ఎంపిడివోగా రవికుమార్



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పి రవికుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. వేమూరులో పనిచేస్తున్న శివన్నారాయణ చీరాలకు బదిలీ కావడంతో దాచేపల్లిలో పనిచే స్తున్న రవికుమార్‌ను వేమూరు మండలానికి నియమించారు. ఆయనకు మండల పరిషత్ కార్యాలయ సూపరిండెంట్ అనూరాధ, ఈవో పి ఆర్ డి శేఖర్, సిబ్బంది మండలంలోని కార్యదర్శులు సచివాలయాల సిబ్బంది స్వాగతం పలికారు.

## ఐలవరంలో టిడిపి పార్టీ వేడుకలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఐలవరం గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలుపాల్గొన్నారు.

# ఘనంగా గురుపౌర్ణమి ఉత్సవాలు





మార్కాపురం, మేజర్‌న్యూస్: గురువారం గురు పౌర్ణమి పర్వదినమును పురస్కరించుకొని శ్రీ షిరిడి సాయిబాబా మందిరం నెహ్రూ బజార్ మార్కాపురం నందు 12-6-2025 నుంచి 11/7/2025 వరకు సుమారు నెలరోజుల పాటు గురుపౌర్ణమి ఉత్సవములు జరుపుచున్నారు జూన్ 12వ తేదీ సాయి నామ సంకీర్తన 24 గంటలు నిర్వహించినారు జూన్ 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు సాయి భిక్ష కార్యక్రమము జూన్ 19వ తేదీ నుంచి జూన్ 25వ తేదీ వరకు ఆంధ్ర రాష్ట్రంలోని ప్రముఖులచే బాబా జీవిత చరిత్రపై ఆధ్యాత్మిక ఉపన్యాసాలు జూన్ 26 నుంచి జూలై 2వ తేదీ వరకు వారం రోజులు పాటు రాత్రింబవళ్లు బాబా మందిరంలో భక్తులచే బాబా జీవిత చరిత్ర అఖండ పారాయణం జూలై 3 వ తేదీ నుంచి 5వ తేదీ వరకు సాంస్కృతిక కార్యక్రమాలు జులై 6 తేదీ ఆదివారం షిరిడీ నుంచి వచ్చు బాబా పాదుకలతో మార్కాపురం పట్టణంలో మేల తాళాలతో పాదుకల ఊరేగింపు కలదు జులై 10వ తేదీ గురు పౌర్ణమి పర్వదినం రోజు పంచామృత అభిషేకాలు అన్నదాన కార్యక్రమం జులై 11వ తేదీ మార్కాపురం పట్టణ పురవీధులలో రథోత్సవం కార్యక్రమాలు జరుగునని మందిర ప్రధాన కార్యదర్శి గోపాలుని హరిహరరావు తెలిపినారు గురువారం ఉదయం ప్రారంభించిన నామ ఏకాహమునందు మందిర అధ్యక్షులు పేరం సత్యనారాయణ కోశాధికారి పి వి ఎల్ ఎన్ వి నాగరాజు ఉపాధ్యక్షులు గోపి జాయింట్ సెక్రటరీ పవన్ కుమార్ యూత్ ప్రెసిడెంట్ గోపాలని కృష్ణమోహన్ కమిటీ సభ్యులు సూర్య నాగేశ్వరరావు,విజయ్ మహిళా సంఘ అధ్యక్ష, కార్యదర్శులు బొంతల భారతి, తటవర్తి వరలక్ష్మి మహిళా సంఘ సభ్యులు కమిటీ సభ్యులు సాయి భక్తులు పాల్గొన్నారు.

## సుస్మితా నర్సింగ్ హోం నూతన భవనం ప్రారంభం





రేపల్లె, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఆశయంతో కృషి చేయాలని మాజీ రాజ్యసభ సభ్యులు టీడీపీ నాయకులు మోపిదేవి వెంకట రమణ రావు అన్నారు. గురువారం పట్టణంలో సుస్మిత నర్సింగ్ హోమ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మోపిదేవి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించాలని ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. పట్టణంలో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన హాస్పిటల్ ఏర్పాటు కావడం అభినందనీయం అన్నారు. ప్రజలకు నాణ్యమైన, వైద్య సేవలు ఈ హాస్పి టల్ ద్వారా అందుతాయి అన్నారు. తెలుగు దేశం పార్టీ నాయకులు అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ సుస్మిత హాస్పిటల్ లో అత్యాధునిక వైద్య పరికరాలతో వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవానికి వైద్యం అందుబాటులో ఉండే విధంగా సేవలు చేయాలని కోరారు. తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు అందించే హాస్పిటల్‌గా సుస్మిత నర్సింగ్ హోమ్ నిలుస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాస రావు, అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జున రావు, దుట్టా రామచంద్రరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ మత్తి అనురాధ భాస్కరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ కట్టామంగా, వైస్ చైర్మన్ తూను గుంట్ల కాశి విశ్వనాథ గుప్తా, పట్టణం లోని ప్రముఖ వైద్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాలకర్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం




కనిగిరి ,మేజర్‌న్యూస్: ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని గురువారం కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ,గుడ్ హెల్ప్,సార్డ్స్ సంస్థల ఆధ్వర్యంలో కనిగిరి పట్టణంలోని నాజ్ సెంటర్ నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను ప్రతి ఒక్కరిని బడిలో ఉండే విధంగా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించి బాలకర్మిక వ్యవస్థను నిర్మూలిద్దామని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని బాలలు చదువుకుంటేనే దేశ భవిష్యత్తు మంచిగా ఉంటుందని తెలిపారు. విద్యార్థుల ను పనులకు పంపకుండా బడులకు పంపించాలని అప్పుడే విద్యార్థులు శారీరకంగా మానసికంగా ఉల్లాసంగా ఉంది ప్రగతికి దోహదపడతారని మండల విద్యాధికారి నారా యణ రెడ్డి చెప్పారు. బాలలు బాల కార్మి కులు గా పనిచేస్తున్నట్లు గుర్తిస్తే 100,112, 1098, 15100 టోల్ ఫ్రీ నెంబర్లకు సమా చారం అం దించాలని అన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్, పారా లీగల్ వాలంటీర్లు, బంగారు బాల్యం కమిటి సభ్యులు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు,జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ చైర్మన్ గంధం శ్యామ్యూల్ గెర్షోమ్,సార్డ్స్ సంస్థ ప్రతినిధి సలోమి,న్యాయ సేవాధికార సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన ఎంఈఓ



టంగుటూరు మేజర్‌న్యూస్: మండలంలోని జమ్మలపాలెం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంఈఓ -2 మహతి బాలాజీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎం సి చైర్మన్ జి, యమునా, ఉపాధ్యాయులు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి చిన్నారులకు మహతి బాలాజీ అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త జ్యోతి పాల్గొన్నారు.

## ఘనంగా అంకమ్మ తల్లి సంబరాలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం,పెద పులివర్రు గ్రామం, గుత్తావారి పాలెం- గాజులపేట లో వేంచేసియున్న శ్రీ చిన్న అంకమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవ కార్యక్రమము గత మూడు రోజులుగా అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చివరి రోజైన గురువారం శ్రీ చిన అంకమ్మ తల్లి అమ్మవారికి వస్త్రా అలంకరణకు కావలసిన వస్త్రములు మరియు స్వీట్స్ సమర్పించి శ్రీ చిన అంకమ్మ తల్లి అమ్మవారికి సమర్పించారు. ఉప్పాల సందీప్ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అసోసియేషన్ ప్రెసిడెంట్ పరిశా వెంకటేశ్వరరావు,ఉప్పాల వసంత,దాసరి లక్ష్మీ,వాకా శ్రీ లక్ష్మీ,సుజాత,గోపి,కుమార్, వాకా వసంత రావు,జంపని పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో సమస్యల పరిష్కారానికి మహర్దశ



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి గ్రామంలో సమస్యల పరిష్కారానికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అత్యధిక నిధులను కేటాయిస్తూ గ్రామాలను అభివృద్ధి పరుస్తున్నారని టీడీపీ పార్టీ నాయకులు అనగాని శివప్రసాద్ అన్నారు. గురువారం అరవపల్లి శ్రీ బాలకోటేశ్వరస్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. అనంతరం రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో నాబర్డ్ వారి నిధులతో రేపల్లె మండలం బేతపూడి గ్రామం లో నుండి రావి అనంతవరం వయా మోర్లవారి పాలెం పేటేరు రోడ్డుకు రెండు కోట్ల నిధులతో నిర్మించను న్న పనులకు శంకుస్థాపన చేశారు. డిఎంఎఫ్‌టి నిధులతో 80 లక్షలు,25 లక్షలతో మండలం పరిధిలోని ఉప్పూడి గ్రామానికి వెళ్లే రోడ్డుకు, నెల్లూరువారిపాలెం గ్రామంలో పలు రోడ్లకు, ఎం.ఎన్.జి ఆర్ సి గ్రాంట్ ద్వారా 10లక్షల తో అరవపల్లి గ్రామంలో అంతర్గత సిసి రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కృష్ణ పశ్చి మ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీ ధరరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, రేపల్లె మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రేపల్లె రామాం జనేయులు, తాత ఏడుకొండలు, ఆరవ పల్లి గ్రామ సర్పంచ్ లోయ బాబు నాంచారయ్య, జనసేన పార్టీ సమన్వయకర్త మత్తి భాస్కరరావు, టీడీపీ నాయకులు సర్పంచులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com


# నడికుడి - శ్రీకాళహస్తి రైల్వేలైన్లో దరిశి వరకు రైళ్ళు నడపాలి



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి ప్రాంత ప్రజల చిరకాల వాంచ నడికుడి – శ్రీకాళహస్థీ రైల్వే లైన్ నిర్మాణ పనులకు నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తి చేయాలని, 80 శాతం పనులు పూర్తి అయిన న్యూ పిడుగురాళ్ళ – దరిశి వరకు 2025 ఆగష్టు 15 నుంచి రైళ్లు నడపాలని సిపియం జిల్లా నాయకులు తాండవ రంగారావు డిమాండ్ చేశారు. సిపియం నాయకులు దరిశిలో జరుగుతున్న రైల్వే నిర్మాణ పనులను పరిశీలించి దరిశిలో విలేఖర్లుతో మాట్లాడుతూ 2012లో పనులు ప్రారంభించి 2020 నాటికి రైల్వే లైన్ పనులు పూర్తి చేయాలని నిర్ణయించినా 13 సంవత్సరాలు అయినా ఇంత వరకు పూర్తి చేయలేదని వివరించారు. 2024 సంవత్సరంలోనే దరిశి వరకు 3సార్లు రైళ్ళు ట్రయిల్ రన్ నిర్వహించారని, రైల్వే ఉన్నతాధికారులు పనులను పరిశీలించి దరిశి వరకు మెజర్‌గా 80 శాతం పైగా పనులు పూర్తి అయ్యాయని దరిశి వరకు రైళ్ళు నడుపుతామని ప్రకటించారని, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసరెడ్డి, అధికార తెలుగుదేశం పార్టీ నాయకులు దర్శి ఇంచార్జీ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పర్యటించి సంక్రాంతి నుంచి రైళ్ళు నడుపుతామని ప్రకటించి 6నెలలు అయినా ఇంత వరకు దరిశిలో రైలు ఎక్కాలనే ప్రజల కొరిక కలగానే మిగిలిపోయిందని ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధులు, అధికార పార్టీ నాయకులు, రైల్వే ఉన్నతాధికారులు హామి ఇచ్చిన విధంగా దరిశి వరకు యుద్ద ప్రాతిప్రధికన సిగ్నల్ వ్యవస్థ, స్టేషన్లు నిర్మాణాలు పూర్తిచేసి స్వాతంత్ర్య దినోత్సవం రోజు 2025 ఆగష్టు 15న న్యూ పిడుగురాళ్ళ నుంచి దరిశి వరకు రైళ్ళు నడపి ఈప్రాంత ప్రజల చిలకాల వాంచ తీర్చాలని సిపియం నాయకులు డిమాండ్ చేశారు. ఈ పరిశీలన బృందంలో సిపియం శాఖ కార్యదర్శులు ఉప్పు నారాయణ, షేక్ కాలేబాషా, ఈమని నాగేశ్వరరావు, ఆర్ రామకోటిరెడ్డి, బలుమూరి అంజిబాబు పాల్గొని పరిశీలించారు.



## రైతులందరూ ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలి

టంగుటూరు మేజర్‌న్యూస్: మండలంలోని రైతులందరూ ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి యుగంధర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని జమ్ములపాలెం గ్రామంలో రైతు సేవా కేంద్రంలో జరుగుతున్న ఈ కేవైసీ ప్రక్రియను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై మాసములో రాష్ట్ర ప్రభుత్వం నుండి రైతులకు అన్నదాన సుఖీభవ పథకం కింద 5000 జమ కానున్నాయని తెలిపారు. అన్నదాత సుఖీభవ అర్హుల జాబితా గ్రామ వ్యవసాయ సహాయకుల లాగిన్ నందు అందుబాటులో ఉన్నవని, రైతు సోదరులు తమ తమ రైతు సేవా కేంద్రాల్లో ఉండే గ్రామ సహాయకుల వద్దకు ఆధార్ కార్డు తీసుకుని వెళ్లి బయోమెట్రిక్ మిషన్ నందు సత్వరమే ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కేవైసీ పెండింగ్ లో ఉన్న వాళ్లకు అన్నదాత సుఖీభవ నిధులు మంజూరు కావని వ్యవసాయ అధికారి యుగంధర్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 5000 కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి సన్మాన్ నిధి కింద 2000 కలిపి మొత్తం ఈ నెలలో రైతుల ఖాతాలో జమ చేయనున్నట్లు వ్యవసాయ అధికారి యుగంధర్ రెడ్డి తెలిపారు.

## సామూహిక అక్షరాభ్యాసం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: సిడిపిఓ మాధవి లత ఆదేశాల మేరకు మండలంలోని ఉలవపాడు,కరేడు గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాల్లో సూపర్వైజర్స్ కె.అంజమ్మ, ఎం.నాగలక్ష్మి ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 3 ఏళ్లు నిండినా ప్రతి బిడ్డ అంగన్వాడి కేంద్రాలకు వచ్చేటట్లు పిల్లల తల్లిదండ్రులు ప్రోత్సహించాలని, 3–5 ఏళ్ల లోపు పిల్లల మెదడు 85శాతంఅభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి కూటమి ప్రభుత్వ వార్షికోత్సవ వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా టిడిపి అధిస్థానం పిలుపుమేరకు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మన బోయిన వెంగయ్య సూచనలతో గురువారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో విజయోత్సవ వార్షికోత్సవ వేడుకలు మండల టిడిపి ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, మండలక్లస్టర్ ఇంచార్జి యన్.సి. మాలకొండయ్య అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు వార్షిక విజయోత్సవ కేక్ కటింగ్ చేసి ఒకరి కొకరు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జి యన్.సి.మాల కొండయ్య, నాయ కులు పునుగుపాటి రవికుమార్, సర్పంచ్ కామనబోయిన రమణమ్మ వెంకటస్వామి, తెలుగుయువత ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లె వెంకటరెడ్డి, పి.నరసయ్య (ఉపసర్పంచ్), బత్తుల వెంకటాద్రి, కె.వెంకట కొండయ్య, కె.యేసు రత్నం (ఎస్సీసెల్), మహబూబ్ బాషా (మైనారిటీసెల్), వి.వెంకట నారాయణ, దేవేండ్ల తిరపతయ్య, నాయుడు నారాయణ, డి.ఆది నారాయణ, రాయిని వెంకటేశ్వర్లు, మిరియం మోహనరావు, వెంకటరాజు, మల్లికార్జున, భూషణం, కె.ప్రసాద్, సుబ్బయ్య, రమణారెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు పాల్గొన్నారు.

## సత్యవేడు గంగమ్మను దర్శించుకున్న ప్రముఖ నాయకులు



గిద్దలూరు మేజర్‌న్యూస్: తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం కోరిన వెంటనే కోరికలు తీర్చే అమ్మవారు సత్యవేడు గంగమ్మ అమ్మవారిని దర్శించుకున్న బిజెపి భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా గిద్దలూరు టౌన్ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ రాయల్, సత్యవేడు మాజీ ఎమ్మెల్యే ఆదిత్య పిఏ చక్రి రాయల్ ప్రస్తుతం చిత్తూరు ఎంపీ పీఏ చక్రి రాయల్, ఆంధ్ర తెలంగాణ ఉమ్మడి రాష్ట్రాల జేఏసీ ప్రముఖ నాయకుడు లీల రాయల్, తిరుపతి జిల్లా రియల్ ఎస్టేట్ బిల్డర్ రమేష్ రాయల్. సత్యవేడు జాతరకు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ఆలయ పూజారి మర్యాదలు తీర్థప్రసాదాలు స్వీకరించి సత్యవేడు గంగమ్మ ఆశీస్సులు పొందారు.

## ఎపి పిటిడిఎస్ఎస్‌డబ్ల్యూఏ ప్రకాశం అధ్యక్షులుగా కొండయ్య



కనిగిరి, మేజర్‌న్యూస్: ఎపి పిటిడి స్టేట్ సెక్యూరిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రకాశం రీజనల్ నూతన కమిటీని ఎంపిక ఒంగోలులోని ఆఫీస్ నందు బుధవారం సాయంత్రం జరిగింది. ఈ ఎన్నికలలో ప్రకాశం రీజియన్ అధ్యక్షులుగా కనిగిరి డిపోలో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న శెట్టిపల్లి కొండయ్య, గౌరవ అధ్యక్షులుగా కనిగిరి డిపోలో ఎఎస్ఐగా పనిచేస్తున్న షేక్ కమాల్ సాహెబ్, జాయింట్ సెక్రెటరీగా కనిగిరి డిపోలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న జి.ఎన్.రావు ఎన్నికైనారు. ఈ సందర్బంగా ఎపి పిటిడి సెక్యూరిటీ విభాగం అభినందనలు తెలియజేశారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ అసోసియేషన్ బలోపేతానికి, సభ్యులు సంక్షేమ కొరకు నిత్యం కృషి చేస్తామని అన్నారు.

## షైనింగ్ స్టార్స్ అవార్డు అందుకున్న నారాయణ పాఠశాల విద్యార్థులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు పట్టణంలోని నారాయణ పాఠశాలకు చెందిన కె.హాసిని 594/600, పి.భువనేష్ 594/600, యస్. కె. సన 593/600, యం. అనిరుధ్ నాయక్ 590/600, 2024–2025పదవ తరగతి పరీక్షల్లో మార్కులు సాధించి రాష్ట్ర ప్రభుత్వం అందించే షైనింగ్ స్టార్స్ అవార్డుకు 09/06/ ఒంగోలులో జరిగిన కార్యక్రమంలో ఎంపికైన వారు జిల్లాకలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా రూ.20వేల చెక్, మెడల్, ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ కార్య క్రమంలో జీఈటతో పాటు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, సంతనూతల పాడు ఎమ్మెల్యే పి. విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. 9షైనింగ్ స్టార్స్ అవార్డు అందుకున్న విద్యార్థులందరిని నారాయణ పాఠశాల క్లస్టర్ ప్రిన్సిపాల్ జె.సునితారెడ్డి, ప్రిన్సిపల్ రాముడు,ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ఏపి మోడల్ స్కూల్లో విద్యార్ధి మిత్ర కిట్లు పంపిణీ



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్:మండల కేంద్రంలోని మోట్ల మల్లికార్జునపురం ఏపీ మోడల్ స్కూల్ నందు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా దోర్నాల మండల తెలుగు దేశం పార్టీ మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జున రెడ్డి, రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి పాల్గొని విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అంతనరం విద్యార్థులకు 'విద్యార్థి మిత్ర కిట్'లు పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు, నాయకులు చంటి, దొడ్డ శేషాద్రి, శివా రెడ్డి పాల్గొన్నారు.



## విమాన ప్రమాదంపై ఎమ్మెల్యే ఏలూరి దిగ్భ్రాంతి

### మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే ఏలూరి సంతాపం



చీరాల,మేజర్‌న్యూస్:గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదంపై ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గురువారం మధ్యాహ్నం 1.43 గంటలకు అహ్మదాబాద్ వద్ద 825 అడుగుల ఎత్తులో ప్రయాణిస్తున్న విమానం ప్రమాదానికి గురై కుప్ప కూలడం దురదృష్టకరమన్నారు. విమాన ప్రమాద ఘటన హృదయ విదారకం మన్నారు. బాధితులకు ఆత్మస్థైర్యాన్ని ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈ విమానంలో మొత్తం 242 మంది ప్రయాణిస్తుండగా అందులో 133 మంది మరణించినట్లు ప్రాథమిక సమాచారమన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అలాగే క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, సహాయక చర్యలు నిజంగా నిర్వహించాలని ప్రభుత్వానికి ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.






# ఏడాది చంద్రన్న పాలన అద్భుతం

ఒంగోలులో ఏడాది పాలన విజయోత్సవ సంబరాలు

నగరంలో కూటమి శ్రేణులు భారీ ర్యాలీ, స్టెప్పులేసిన తెలుగు మహిళలు

కేక్ కట్ చేసిన ఎంపి మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల, నూకసాని, కూటమి నేతలు

నాడు జగన్ పాలన అంథకారం.. నేడు చంద్రన్న సుపరిపాలన

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఏడాది పాలన సంబరాలు ఒంగోలులో అంబరాన్ని అంటాయి. కూటమి శ్రేణులు ఏడాది పాలన పూర్తిపై విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్, టిడిపి జిల్లా అధ్యక్షులు, పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ నూకసాని బాలాజీ, మేయర్ గంగాడ సుజాతలు ర్యాలీలో పాల్గొన్నారు. ముందుగా రాజధాని సెంటర్ నందు కేక్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి ర్యాలీగా అద్దంకి బస్‌స్టాండ్ వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహం వద్ద శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ గత ఐదేళ్ల అంధకారాన్ని తొలగించి, ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పుతో కూటమి అధికారంలోకి వచ్చింది. ఈఏడాది కాలంలో సీఎం చంద్రబాబు నాయుడు దిశానిర్దేశంలో రాష్ట్ర అభివృద్ధికి పునాదులు వేశారన్నారు. ఒంగోలు నియోజకవర్గంలో కూడా అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తుంది. నియోజకవర్గంలో రూ.130 కోట్ల అభివృద్ధి పనులు చేశామని దామచర్ల పేర్కొన్నారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా పెన్షన్లు ఇస్తున్నాం. వృద్ధులకు రూ.వెయ్యి పెంచి రూ.4వేలు అందిస్తున్నాం. వికలాంగులకు రూ.3వేలు పెంచి రూ.6వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమైన వారికి ప్రతినెలా రూ.15వేలు అందిస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా 203 అన్నా క్యాంటీన్లు తిరిగి ప్రారంభించడం జరిగింది. ఆగష్టు 15నుంచి ఉచిత బస్సు పథకం కూడా అమలుచేస్తున్నాం. దీపం పథకం ద్వారా ఇప్పటికే 2 కోట్ల గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ప్రజా ప్రభుత్వం తెలుగింటి ఆడపడుచులకు అందించడం జరిగింది. గ్యాస్ పథకంలో సవరణలు తీసుకువచ్చి సదరు నగదును మహిళల బ్యాంక్ అకౌంట్లకే నేరుగా బదిలీ చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా తల్లికి వందనం హామీ నిలబెట్టుకుంటున్నామన్నారు. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం అమలుచేస్తామని చెప్పాం. హామీ ఇచ్చిన విధంగా జీవో విడుదల చేయడం జరిగింది. ఈ రోజు నుంచి నగదు తల్లుల అకౌంట్లలో జమచేయడం జరుగుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామన్న దామచర్ల అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ నూకసాని బాలాజీ, జనసేన నాయకులు కంది రవిశంకర్, బిజేపి జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసులు, మేయర్ గంగాడ సుజాత, పిడిసిసి బ్యాంక్ ఛైర్మన్ సీతారామయ్య, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# కదంతొక్కిన పసుపు సైన్యం

విజయోత్సవ ర్యాలీలో మూడు వేల ద్విచక్రవాహనాలు

జనసంద్రమైన రహదారులు

తెలుగుతమ్ముళ్లలో నూతనత్తోజం

ర్యాలీలో బైక్ నడిపిన గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్‌సాగర్

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా విజయోత్సవ బైక్ ర్యాలీని గురువారం నిర్వహించారు. పసుపు సైన్యం కదంతొక్కడంతో రోడ్లన్నీ జనసంద్రమయ్యాయి. మండలంలోని శంకరాపురం వద్ద నుంచి ముండ్లమూరు వరకు ఈ బైక్ ర్యాలీని నిర్వహించారు. సుమారు ఏడు కిలోమీటర్ల మేర మూడు వేల ద్విచక్రవాహనాలతో ర్యాలీ చేపట్టారు. యువత, మహిళలు ఉత్సాహంగా బైకులు నడుపుతూ జైగొట్టిపాటి లక్ష్మీ జైచంద్రబాబు అంటూ నినాదాలు చేశారు. టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, యువ నేత డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ర్యాలీలో పాల్గొని బైకులు నడుపుతూ యువతను ఉత్సాహపరిచారు. శంకరాపురం పోలవరం వేంపాడు గ్రామాల వద్ద డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దంపతులకు టిడిపి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. బాణాసంచా కాల్చుతూ డప్పు వాయిద్యాల మధ్య స్వాగతం పలికారు.

**ఎస్సీ, ఎస్టీ, బీసీలు అభివృద్ధి చెందాలి: డాక్టర్ లలిత్‌సాగర్**

బడుగు బలహీన వర్గాలు ముస్లిం మైనార్టీల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ అన్నారు. మండల కేంద్రమైన ముండ్లమూరులో డాక్టర్ లలిత్‌సాగర్ ఇట్లాపురం గ్రామ మాజీ సర్పంచ్ రాజుకు చెందిన జెసిబిని ప్రారంభించారు. ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ కార్పొరేషన్ ద్వారా రాయితీపై పలు పథకాలను ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. వాటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.




ఒంగోలులోని గుంటూరు రోడ్డులో జరుగుతున్న పోతురాజు కాలువ పనులను మున్సిపల్ అధికారులు, పార్టీ నేతలతో కలిసి పరిశీలించిన ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్

# రాష్ట్రంలో ప్రజాస్వామ్యబద్ధంగా కూటమి పాలన

- అందువల్లనే జగన్ రోడ్లపై తిరుగుతున్నారు
- పోలీసులపై జగన్ వ్యాఖ్యలు సిగ్గుచేటు
- కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై టిడిపి శ్రేణుల సంబరాలు
- కేక్ కట్ చేసిన మంత్రి డాక్టర్ స్వామి, మ్యారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రకాశం జిల్లా సింగరాయకొండ పట్టణంలోని పాకల రోడ్డు ఎన్టీఆర్ సర్కిల్‌లో గురువారం కూటమినేతల ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ విజయోత్సవ ర్యాలీకి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామి, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో ప్రజాస్వామ్య బద్ధంగా పాలన సాగుతుంది కాబట్టే జగన్‌రెడ్డి స్వేచ్ఛగా రోడ్లపై తిరుగుతున్నాడని వైసీపీ నాయకులు తెలుసుకోవాలన్నారు. రాష్ట్రంలో కానీ నియోజకవర్గంలో కానీ తెలుగుదేశం ప్రభుత్వం చేసిన అభివృద్ధి తప్ప వైసీపీ



చేసింది శూన్యమన్నారు. జగన్‌రెడ్డి ముఠాకు విధ్వంసం, వినాశనం తప్ప అభివృద్ధి అంటే ఏంటో తెలియదని ఎద్దేవా చేశారు. నవరత్నాల పేరుతో జగన్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధిని నాశనం చేశారని మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి యాత్రలకు బందోబస్తు కల్పిస్తూ సెల్యూట్‌లు కొడుతున్న పోలీసులపై జగన్మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అత్యంత దుర్మార్గమన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా జగన్‌కు రక్షణ కల్పిస్తున్న పోలీసుల తలలు పగలగొట్టిన వైసీపీ నాయకుల తరఫున జగన్మోహన్‌రెడ్డి పోలీసులకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని మంత్రి స్వామి డిమాండ్ చేశారు.

అహ్మదాబాద్ విమాన ప్రమాదం దురదృష్టకరం

అహ్మదాబాద్ సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో జరిగిన ఎయిర్ ఇండియా



విమాన ప్రమాదంపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రమాద ఘటన తన మనసును తీవ్రంగా కలిచివేసిందన్నారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని దేవున్ని ప్రార్థిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

# కూటమి ప్రభుత్వం సుపరిపాలనకు ఏడాది







పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: బావ ప్రకటన స్వేచ్ఛ రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కు వైకాపా హాయంలో నాటి పాలకులు దీన్ని అణచివేశారు.సామాన్య ప్రజలు మొదలు ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలు ప్రతిపక్ష పార్టీల వరకు అందరూ బాధితులుగానే మిగిలారు.అలాంటి సమయంలో వైకాపా కు వ్యతిరేకంగా ఉండి అలాగే కూటమి పార్టీలకు ఓటర్లు విజయాన్ని కట్టబెట్టారు.అందుకు తగ్గట్లుగానే కూటమి ప్రభుత్వం ఏడాది ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో సుపరిపాలన అందించింది. ఈ ఏడాది సుపరిపాలన వేడుకలను రాష్ట్రమంతట జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు యర్రగొండపాలెం నియోజక వర్గం ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు ఆధ్వర్యంలో పుల్లలచెరువు మండలంలో మండల పార్టీ అధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్ అధ్యక్షతన కూటమి ప్రభుత్వం ఏడాది సుపరిపాలన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం జోడెడ్లుగా కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తుందని వారు అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం ఏర్పడిన రోజు నుంచి ఒక్కొకటిగా నెరవేర్చుకుంటూ వస్తుందని అన్నారు.వృద్ధులకు పెన్షన్,దీపం 2.0,రహదారులకు నిధులు,అన్నా క్యాంటీన్లు,మెగా డిఎస్సీ నోటిఫికేషన్ వంటి అనేక హామీలు నెరవేర్చారన్నారు. అనంతరం కస్తూరిబా బాలికల విద్యాలయం మరియు పుల్లలచెరువు మెయిన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కూటమి ప్రభుత్వం ఏడాది సుపరిపాలన అందించిన సందర్భాన్ని బట్టి పాఠశాల ప్రారంభం రోజు విద్యార్థులకు నాణ్యమైన సన్నబియ్యం,పుస్తకాలు, బ్యాగు,పాఠశాల యూనిఫాంను విద్యార్థులుకు ఎంపీపీ కందుల వెంకటయ్య,తహశీల్దార్ కె వెంకటేశ్వరరావు అందజే శారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బడిపాటి ఓబులు,మండల నాయకులు శనగ నారాయణ రెడ్డి, బోగోలు వెంకట సుబ్బారెడ్డి అలాగే ఉప్పల హనుమంత్, మేడికొండ లక్ష్మణరావు, కేజీబీవీ యస్ఓ లిల్లీ ప్రకాశ్ వాణి తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలు పునః ప్రారంభం

అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం తొమ్మిది గంటలకే ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు తెరుచుకున్నాయి. పాఠశాలకు హాజరైన విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్లు (పుస్తకాలు, బూట్లు, బెల్టు, టై, యూనిఫాం వంటివి) అందించారు. అద్దంకి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు కె.శ్రీని వాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఈవో బి.సుధాకరరావు, పురపాలక కమిషనర్ డి. రవీంద్ర, కౌన్సిలర్ అత్తులూరి రమేష్ బాబు, తెదేపా నేతలు రంగిశెట్టి సాంబశివరావు, కుందారపు రామారావు, ధర్మవరపు నాగేశ్వరరావు, వలి,




గాలి స్వరూప్ కుమార్ తదితరులు పాల్గొన్నా రు. చక్రాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద సర్వేపల్లి రాధా కృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు పాఠశాల ప్రారంభం రోజునే విద్యార్థులకు అద్దం కి మండల విద్యాశాఖధికారి బూదాటి సుధాకరరావు, ప్రధానోపాధ్యా యులు కెవి శ్రీనివాసరావు చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




## అంతర్జాతీయ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవ వేడుకలు

రేపల్లె, మేజర్‌న్యూస్: బాలలని పనిలో కాదు బడిలోకి పంపాలని దానికి ప్రభుత్వం నుంచి అన్ని విధాల సహాయ సహకారాలు అందుతాయని చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ క్రాఫ్ ప్రోగ్రామ్ మేనేజర్ యన్. శ్రీనివాస్ రావు అన్నారు. గురువారం ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం మండలం లోని బాలల స్నేహ గ్రామాలు అయిన పెనుమూడి, కారుమూరు, చోడాయపాలెం, పిరాట్లంక, నల్లూరి పాలెం, పోటు మెరక, తుమ్మల, విశ్వేశ్వరం గ్రామాలలో అంతర్జాతీయ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ బాలలు నేడు చదువుకుంటే రాష్ట్రాన్ని దేశాన్ని అభివృద్ధిలో పరచవచ్చని తెలియజేశారు. ఆస్తి ఉంటే ఎవరైనా కాజేయొచ్చు చదువు ఉంటే ఎవరు దొంగిలించలేరని తెలిపారు.గ్రామాలలో ర్యాలీల ద్వారా పుర వీధులలో ఆయా గ్రామాలలో బాల లందరూ బడిలోనే ఉండాలి, బాలలందరూ చదువుకోవడం వారి హక్కు చదివించడం మీ బాధ్యత, ఎక్కడికో ఎందుకు దండగ మన ఊర్లో ప్రభుత్వ పాఠశాల ఉండగా, సర్కార్ బడి పిల్లలు సత్తా కలిగిన పిల్లలు అను నినాదాలు చెప్పిస్తూ పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ క్రాఫ్ కోఆర్డినేటర్లు ఝాన్సీ లక్ష్మి రత్న ఏంజెల్ క్రియేటివ్ లెర్నింగ్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## పందిళ్ళపల్లి హైస్కూల్లో దాతలు నోట్ బుక్స్ బహూకరణ



వేటపాలెం, మేజర్ న్యూస్: పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ పందిళ్ళపల్లిలో 10వ తరగతి చదువు చున్న 80 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఒక్కొక్కరికి 10 నోట్ బుక్స్ చొప్పున మొత్తం 800 నోట్ బుక్స్ కీర్తిశేషులు గుత్తి నాగభూషణం, ధర్మ పత్ని సుబ్బమ్మ జ్ఞాపకార్థం కుమారులు గురువారం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బండ్ల బసవరాజు, ప్రధానోపాధ్యాయులు తలమల దీప్తి, శంఖం లలితా పరమేశ్వరి, బుద్ధి మోహన రావు, కర్ణ నాగేశ్వరరావు, పేరిచెట్ల బ్రహ్మయ్య, రూపకళ పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో విద్యారంగానికి ప్రాధాన్యత





రేపల్లె, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యతిస్తూ పేద విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించడమే లక్ష్యంగా కృషి చేస్తుందని తెలుగుదేశం పార్టీ నాయకులు అనగాని శివప్రసాద్ అన్నారు. గురువారం ఆప్తమిత్ర స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన రేపల్లె మండలం లో 10 వ తరగతి పరీక్షా ఫలితాలలోప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు నగదు బహుమతి ప్రదానం ఆంధ్ర రత్న మునిసిపల్ హై స్కూల్లో ఆంధ్ర రత్న స్కూల్ విద్యార్థులకు, సర్వేపల్లి రాధా కృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్స్ అనగాని చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్య పట్ల మక్కువ కలిగి విద్యనభ్యసిస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అన్నారు. అనంతరం రేపల్లె మండలంలో ప్రథమ స్థానం పొందిన మునిసిపల్ హై స్కూల్ విద్యార్థిని ఎన్ తేజశ్విని కి ఆప్తమిత్ర తరపున 10 వేలు, రెవిన్యూ శాఖామాత్యులు అనగాని సత్య ప్రసాద్ 10 వేలు మొత్తం 20 వేల రూపాయలు నగదు బహుమతి అందచేశారు. మండలం లోని పది ప్రభుత్వ పాఠశాలలలో మొదటి స్థానం పొందిన విద్యార్థులకు ఆప్త మిత్ర తరపున 5 వేలు, రెవిన్యూ శాఖమాత్యులు అనగాని సత్య ప్రసాద్ 5 వేలు మొత్తం పది వేలు నగదు బహుమతులను అందచేశారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాస రావు (జి.ఎస్) కృష్ణ పశ్చిమ డెల్టా నీటి సంఘం చైర్మన్ పంతాని మురళి ధర రావు, జిల్లా తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాత ఏడుకొండలు, కేసన రామకృష్ణ,పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోగినేని పట్టాభి రామారావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శ్రీనివాస రావు, ఆప్త మిత్ర సభ్యులు కొండపనేని గిరిధర్,ఆకుల సాయిరాం,కొక్కిలిగడ్డ ప్రసాద్, రవికిశోర్, వాకా వెంకటేశ్వరరావు, మోకా శ్రీనివాసరావు, గోపాలకృష్ణ, శ్రీలత, అనురాధ, రాగం. మాధవి,పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండలంలోని తోకలవానిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యా సంవత్సరం పున ప్రారంభం సందర్భంగా సర్పంచ్ టి కృష్ణమోహన్ పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలతో కలిసి విద్యార్థులకు గులాబీ పూలు ఇచ్చి, పూలు జల్లుతూ విద్యార్థులు బాగా చదవాలని, ప్రభుత్వం పాఠశాలలో పిల్లలను చేర్పించాలని ఉద్దేశంతో ఘన స్వాగతం పలికారు. గురువారం కృష్ణమోహన్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా పిల్లలను చదువులో ప్రోత్సహించాలని ,ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, ప్రభుత్వం స్కూల్స్‌ను కాపాడాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినదని అన్నారు. ఈరోజుల్లో ప్రభుత్వ స్కూల్స్ నిర్వీరమవుతూ ఉన్నాయి ఈ నేపథ్యంలో ప్రైవేట్ పాఠశాలల వైపు తల్లిదండ్రులు మొగ్గు చూపుతున్న నేపథ్యంలో ప్రభుత్వాలు కూడా ప్రభుత్వ విద్యాసంస్థలను ప్రోత్సహించి ,ప్రభుత్వ విద్యాసంస్థల్లో మెరుగైన సౌకర్యాలు, మెరుగైన బోధన కోసం కృషి చేయాలని అన్నారు. బడ్జెట్లో కూడా విద్యారంగానికి నిధులు పెంచాలని కోరారు. ఉపాధ్యాయులు కూడా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేదలు, దళితుల పిల్లలు ఉంటారు కాబట్టి చదువులో బాగా చెప్పటం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయులు రాఘవేంద్రరావు, శ్యాంబాబు, అంగన్వాడి టీచర్ శారద, గ్రామ పెద్దలు రమేష్, దాసు, శ్రీనివాసరావు, రామారావు ,సుమంత్, పోతురాజు, గోపి ఉన్నారు.

## సన్నబియ్యంతో మధ్యాహ్నభోజనం ప్రారంభం



అద్దంకి, మేజర్‌న్యూస్: సన్నబియ్యంతో తయారు చేసిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పాఠశాలల ప్రారంభం తొలిరోజునే అధికారులు ప్రారంభించారు. ఎంఈవో బి.సుధాకరరావు ఆధ్వర్యంలో మండలంలోని ఎక్కువ పాఠశాలల్ని తనిఖీ చేశారు. సన్నబియ్యంతో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని రాష్ట్రప్రభుత్వం సరఫరా చేసిన సన్నబియ్యంతో పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించారు. అద్దంకి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల వద్ద పురపాలక కమిషనర్ డి. రవీంద్ర, కౌన్సిలర్ అత్తులూరి రమేష్ బాబు ప్రారంభించారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజనం ద్వారా విద్యార్థులకు అందిస్తున్న ఆహారంతో పాటు కోడిగుడ్డు, రాగి జావ ను ప్రతి విద్యార్థి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, తెదేపా నేతలు ధర్మవరపు నాగేశ్వరరావు, కుందారపు రామారావు, రంగిశెట్టి సాంబశివరావు(లహరి), వలి, గాలి స్వరూప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు పనులు కల్పించాలి



టంగుటూరు, మేజర్‌న్యూస్: ఉపాధి కూలీలకు ఏడాదికి 200 రోజులు పని దినాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు పేర్కొన్నారు. మండలంలోని కందులూరు గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించి కూలీల సమస్యలను కంకణాల ఆంజనేయులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాను అక్టోబర్ నెల వరకు సుమారుగా నాలుగు నెలల పాటు జిల్లాలో కూలీలకు ఎటువంటి వ్యవసాయ పనులు ఉండే అవకాశం లేదని తెలిపారు. అందువలన ఉపాధి హామీ పని దినాలను మనిషికి వంద రోజులు, కనీసం కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించాలని కోరారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ జాబు కార్డు లేని వారికి వెంటనే మంజూరు చేయాలని, పని ప్రదేశాలలో కూలీలకు కనీస వసతులు కల్పించాలని మోజెస్ డిమాండ్ చేశారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## అంగన్వాడీ కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్య

కనిగిరి, మేజర్‌న్యూస్: అంగన్వాడీ కేంద్రాలలో ఆట పాటలతోపాటు పూర్వ ప్రాథమిక విద్యను అందించడం జరుగుతుందని ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు ఎంవివిఎస్ పార్వతి అన్నారు. మండలంలోని బల్లిపల్లి అంగన్వాడీ కేంద్రం నందు ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం.వి.ఎస్.పార్వతి ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చాలామంది పిల్లలు ఒకే సమయంలో అక్షరాలు రాయడం, నేర్చుకోవడం,తోటి పిల్లలతో స్నేహపూర్వకంగా మెలగడం, పౌష్టికాహారం తీసుకోవడం నేర్పిస్తారని అన్నారు. ప్రీ స్కూలు పిల్లలకు పిపి1, పిపి2 ,పుస్తకాలు ఇచ్చి ఆటపాటలు, కథలు, సృజనాత్మకత,సాంస్కృతిక కార్యక్రమాలు, బోధనోపకరణాలతో పూర్వ ప్రాథమిక విద్యను బోధిస్తారని చెప్పారు. పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపాలని, అంగన్వాడీ కేంద్రం అందించే సేవలను గుర్చి వివరించారు. తదుపరి పిల్లల చేత సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించి, ప్రీ స్కూల్ పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే జరిపి పాఠశాలలో ఒకటవ తరగతిలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.వెం కటేశ్వర రెడ్డి, వై.ఆదిరెడ్డి అంగనవాడి కార్యకర్తలు షేక్ షర్మిల ,అరుణ, సుజాత సహాయకులు శివకుమారి, లక్ష్మి చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**- ఎంఈఓ వెంకటరత్నం**



కొమరోలు, మేజర్‌న్యూస్: విద్యార్థులు ప్రభుత్వం కల్పించిన అవకాశాలను సక్రమంగా సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని గురువారం నాడు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఈఓ 2 బి.వెంకటరత్నం తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివనాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ సహచర సిబ్బందితో కలిసి విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించి, ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని అందరి విద్యార్థులకు చేరేలా, ప్రభుత్వం నిర్దేశించిన అన్ని కార్యక్రమాలను నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలియజేశారు. అనంతరం ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని, అలాగే డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ యూనిఫామ్ మిత్ర అలాగే పాఠ్యపుస్తకాలను అందజేస్తూ, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఎన్నో రకాల



అవకాశాలను కల్పిస్తున్నారు. విద్యార్థులు చేసిన యోగాసనా లను పరిశీలించి, యోగా వల్ల వచ్చే ఉపయోగాలను తెలియజేస్తూ, మధ్యా హ్న భోజనాన్ని తనిఖీ చేసి, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను యూనిఫాంను అందజే యడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మహబూబ్ సుభాని, వైస్ చైర్మన్ లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు దోర్నాలలో ఉచిత వైద్య శిబిరం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలో కిమ్స్ హాస్పిటల్ కర్నూల్, దోర్నాల బట్టు విద్యాసంస్థల వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు బట్టు విద్యా సంస్థల చైర్మన్ బట్టు రమణారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో కిమ్స్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ శ్యాం ప్రసాద్ రెడ్డి పాల్గొంటారని వారు తెలిపారు. బీపీ, షుగర్ టెస్ట్ , ఈసీజీ, 2డి ఎకో, ఉచిత కన్సల్టేషన్ 13-06-2025 (శుక్రవారం) ఉదయం 10 గం.త నుండి మ.2 గం.ల వరకు నిర్వహిస్తారన్నారు. భ్రమరాంబ మల్లికార్జున డిగ్రీ కళాశాల పెద్ద దోర్నాల మండలం కర్నూల్ రోడ్డు, ఫోన్ నంబర్లు 9121298986, 7997406440లను సంప్రదించాలన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సుపరిపాలన సాధ్యం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: దోర్నాల లోని ఎన్టీఆర్ విగ్రహం వద్దకూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఏరువా.మల్లికార్జున్రెడ్డి . బట్టు సుధాకర్ రెడ్డి.ఆధ్వర్యంలో.కేక్ కట్ చేసిన ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే స్వర్ణాంధ్ర సుపరిపాలన సాధ్యమని ఏరువా. మల్లికార్జున్రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా టీడీపీ నాయకులు గురువారం భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో జరిగిన ఆర్థిక విధ్వంసం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం చేసిన అప్పుల భారం నుంచి కూటమి ప్రభుత్వం బయట పడి అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఎన్నికల్లో టీడీపీ ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తోందని తెలిపారు.గత వైసిపి ప్రభుత్వంలో రూ 3000 లు ఉన్న పించన్ ను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ 4000లకు పెంచి ప్రతి నెల సూర్యుడు అస్తమించేలోగా పేదలకు అందజేస్తోందని తెలి పారు.మహిళలకు ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా అందజేస్తోందని అన్నారు. నిరుద్యోగులకు మెగా డీఎస్సీ ద్వారా 16,346 టీచర్ పోస్టులను భర్తీ చేపడుతోందని ఆయన పేర్కొన్నారు . తెలుగుదేశం రాష్ట్ర టి. ఎన్. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి. మాట్లాడుతూ. ఈరోజు తల్లికి వందనం పథకం ద్వారా తల్లి ఖాతాలో రూ 15 వేలు జమ చేసినట్లు తెలిపారు. ఈ నెల 21 న అన్నదాత సుఖీభవ ద్వారా రైతుల ఖాతాలో రూ.7వేలు ప్రభుత్వం జమ చేయనున్నట్లు పేర్కొ న్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు చిరకాలం గుర్తు పెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు. దొడ్డ. శేషాద్రి. ఈద ర. మల్లయ్య. మైనార్టీ నాయకులు. ఎస్కే. హర్షద్. ఎస్.కె. మంజూరు. చంటి.తాతి రెడ్డి. జెడి. లక్ష్మ య్య. బోళ్ల . బాలకృష్ణారెడ్డి. రామ్ శెట్టి కృష్ణ.తంగిరాల చెన్నారెడ్డి. చల్ల .వెంకటేశ్వర్లు.నాయకుల కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠశాలలో పుస్తకాల పంపిణీ



అమృతలూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: మండల కేంద్రం అమృతలూరు గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల విద్యార్థులకు పుస్తకాల కిట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన విద్యార్థులకు పుస్తకాల కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయుడు నిరీక్షణ రావు పర్యవేక్షించారు.ఆ కార్యక్రమానికి వేమూరు నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ గొట్టిపాటి పూర్ణ కుమారి భాను గంగాధర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పుస్తకాల కిట్లను అందజేశారు.మేరకు చైర్ పర్సన్ పూర్ణ కుమారి భాను గంగాధర్ మాట్లా డుతూ వేసవి శలవులు ముగిసి పాఠశాలలు ప్రారంభం రోజే స్కూల్ పిల్లలకు యూనిఫామ్, బుక్స్, పంపిణీ చేయడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వంలో మాత్రమే జరుగుతుందని స్పష్టం చేశారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ కళాశాలలకు దీటుగా విద్యార్థులకు విద్యను అందించాలన్న లక్ష్యంతో ప్రణాళిక బద్ధంగా పనిచేయడం హర్షనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి ఉన్నతంగా ఎదగాలని కోరు కుంటున్న ట్లు చెప్పారు. అనంతరం ఆమెస్కూల్లో సన్న బియ్యం తో చేసిన భోజనంను పరిశీలిం చడం జరిగింది.ఈ కార్యక్రమంలో హై స్కూల్ చైర్మన్ ఆరమండ్ల వినయ్ బాబు ఉపాధ్యాయుని ఉపా ధ్యాయులు,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం



వేటపాలెం, మేజర్‌న్యూస్: నూతన విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో అంగన్వాడిలో నూతనంగా చేరిన బాలబాలికలకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐసీడీఎస్ మండల సిడిపిఓ ఝాన్సీ చేతు ల మీదుగా అక్షరాభ్యాస కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రతి వెంకట సుబ్బారావు మాట్లాడు తూ నూతన విద్యా సంవత్సరం ప్రారంభ సం దర్భంగా అందరికి కూడా శుభాకాంక్షలు తెలి యజేస్తూ, చిన్నారులపై శ్రద్ధ వహిస్తూ, వారి మానసిక ఉల్లాసాన్ని, ఆటవిడుపును గమనిస్తూ, వారికి చక్కటి అభిరుచులను అలవాటు చేయాలని, పౌష్టికాహారము తీసుకునే విధానం తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఝాన్సీ మాట్లాడుతూ అంగ న్వాడీ కేంద్రాలలో మూడు సంవత్సరాలు నిండిన ప్రతి చిన్నారిని చేర్పాలని తల్లిదండ్రు లను కోరారు. టీచర్లు, ఆయాలు కూడా చిన్నా రుల నడతను గ్రహించి వారికి మంచి నడవడిక కల్పించాలని కోరినారు. పట్టభద్రుల సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ బట్ట మోహన్ రావు, విశ్రాంత ఆర్జెడి స్వర్ణ ప్రయాగ, సంయుక్త కార్యదర్శి నాగ ఆంజనేయులు, క్లస్టర్ సూపర్వై జర్ పుష్పవల్లి, ప్రతి శరత్ బాబు పాల్గొన్నారు.



## మూడు నెలలుగా వేతనాలు లేకపోతే ఉపాధి కూలీలు ఎలా బతకాలి

**- వ్యకాసం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు**

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: గత 3 నెలలుగా ఉపాధి కూలీలకు వేతనాలు ఇవ్వకపోతే వారు ఎలా బ్రతకాలి అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని ఆర్.లక్ష్మీపురం గ్రామంలో గురువారం ఆయన ఉపాధి పనులు దగ్గరకు వెళ్లిన సందర్భంగా తమకు మూడు నెలల నుంచి డబ్బులు ఇవ్వలేదని తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వ్యవసాయ పనులు లేక ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు వేతనాలు మూడు నెలల నుండి ఇవ్వకపోతే వారు ఎలా బతకాలి అని అన్నారు. గతంలో తట్ట పార మంచినీళ్లకు అదనంగా డబ్బులు ఇచ్చేవారని అలాగే సమ్మర్ అలవెన్స్ కూడా ఇచ్చేవారని అన్నారు. కానీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వాటిని తొలగించిందని బడ్జెట్లో నిధులు తగ్గించి ఉపాధి పనులను నిర్వీర్యం చేసే ప్రయత్నం జరుగుతున్నదని అన్నారు. కానీ పేదలకు ఉపా ధి హామీ పథకం వరం లాంటిదని దాన్ని నిలబెట్టుకో కపో తే మళ్లీ వలసలు బాట పట్టాల్సిన పరిస్థితులు వస్తా యని ఆయన అన్నారు. అందుకే బడ్జెట్లో నిధులు పెంచి ఉపాధి కూలీలను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరా రు. కార్యక్రమంలో కె.జయరాం ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## వెలిగండ్ల మాజీ సర్పంచ్ అకాల మృతి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: వెలిగండ్ల మాజీ సర్పంచ్ కారంపూడి కృష్ణమూర్తి అకాల మృతి చెందారు. ఆయన మృతదేహానికి వెలిగండ్ల ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వర్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ పొల్ల సుబ్రహ్మణ్యం, వెలి గండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, తాతపూడి నాని ,పలువురు నాయకులు కృష్ణమూర్తికి నివాళులర్పించారు.



# సిసి రోడ్డు, సైడ్ కాలువలను ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎన్



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలం లోని మైనంపాడు, గుడిపాడు గ్రామాల్లో పల్లె పండుగ వేడుకల్లో భాగంగా గురువారం ఎంజి ఎన్ఆర్ఇజిఎస్ పథకం కింద 65 లక్షల రూపాయలు వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లు, సైడ్ కాలవలను సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్ ప్రారంభించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో సంవత్సరం కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మరింతగా అభివృద్ధి చెందినట్లు ఎమ్మెల్యే విజయ్ కుమార్ పేర్కొన్నారు. మొదటి గుడిపాడులో 25 లక్షల రూపాయలు వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లు, సైడ్ కాలువలను ఎమ్మెల్యే విజయ్ కుమార్ ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం ఏడాది అయిన సందర్భంగా గుడిపాడు గ్రామంలో గ్రామ టిడిపి నాయకులు యం. రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేకు ను ఎమ్మెల్యే విజయ్ కుమార్ కట్ చేశారు. తదుపరి మైనంపాడు గ్రామంలో 40 లక్షల రూపాయలు వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లు,సైడ్ కాలవలను, ఎమ్మెల్యే విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో సంతనూతలపాడు ఎంపీడీవో డి.సురేష్ బాబు, మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, పంచాయతీ రాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణ మోహన్, మండల అసిస్టెంట్ ఇంజనీర్ వీరాంజనేయులు, కార్యదర్శులు రవికుమార్, జ్యోతి, వీఆర్వోలు రవి, మధు, సర్పంచి డి. రమణ, ఏపీవో వాసంతి, మండల బిజెపి అధ్యక్షులు బాలినేని కళ్యాణ్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, జనసేన నాయకులు ఇండ్ల శివ, గ్రామాల టిడిపి నాయకులు ఆళ్ల సుబ్బారావు, కొండలరావు, కోతి కోటేశ్వరరావు, మార్పుడి జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యాలయంలో కూటమి నాయకుల సంబరాలు



రేపల్లె, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా టీడీపీ కార్యాలయం లో సంబరాలు అంబరాన్ని అంటాయి. కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాలనలోని ప్రజా నిబద్ధతపై అభినందనలు తెలిపి బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిందని ఏడాది పాలన ప్రజలు నచ్చే విధంగా మెచ్చే విధంగా ఉందని అన్నారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తూ, అభివృద్ధి, సంక్షేమ పథకాలకు పెద్దపీట వేస్తుందని చెప్పారు. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు పనులను తిరిగి ప్రారంభించడంతో పాటు, కేంద్ర సహకారంతో రానున్న నాలుగేళ్లలో అభివృద్ధే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. గడిచిన ఎన్నికలే అభివృద్ధికి నిదర్శనమని, భారీ మెజార్టీతో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి 2024 జూన్ 12న ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ బాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ సర్కార్ సహకారంతో అభివృద్ధి, సంక్షేమం పరుగులు తీస్తోందన్నారు. ఈ ఏడాదిలో కూటమి సర్కారు పాలన ఎలా సాగిందో ప్రజలు ప్రత్యక్షముగా చూసారని, రోడ్లకు మరమ్మతులతో పాటుగా సూపర్ సిక్స్‌లో భాగంగా వరుసగా పథకాలను అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి పాఠశాలలు తెరచిన మొదటి రోజున విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర కిట్లు పంపిణీ చేసినట్లు మండల టిడిపి ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, నాయకులు అన్నారు. గురువారం స్థానిక కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యార్థినులకు విద్యామిత్ర కిట్లు అదేవిధంగా నాణ్యమైన భోజనం అందించడానికి సన్నబియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యార్థినులకు విద్యామిత్ర కిట్లు డొక్కాసీతమ్మ భోజన పథకానికి నాణ్యమైన సన్నబియ్యం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతులు కల్పించి విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ విద్యను అందిస్తున్నట్లు సిబ్బంది విద్యార్థులు విద్యాభివృద్ధికి కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కెజిబివి ప్రిన్సిపాల్ షేక్ రేష్మ, సర్పంచ్ శ్రీరాంపద్మావతి, మండల టిడిపి ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జి యస్. సి.మాలకొండయ్య, తెలుగు యువత ప్రధానకార్యదర్శి చెరుకుపల్లె వెంకటరెడ్డి, నాయకులు జె.లక్ష్మీదేవి, బత్తుల వెంకటాద్రి, కొండిశెట్టి శ్రీను, చావా శేఖర్, వెంకట నారాయణ, వెంకటకొండయ్య, అల్లూరయ్య, రమణారెడ్డి, భూషణం, పలువురు స్థానికులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ దుకాణాల గోడౌన్‌లో తనిఖీ

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి నేతృత్వంలో సానిటరీ ఇన్స్పెక్టర్ కరుణ, నజీర్ పెద్ద ఎత్తున ప్లాస్టిక్ గ్లాసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాలను ఇప్పటికే ప్రజలకు తెలియచేసారు.వ్యాపార వర్తకులకు ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నివారించడానికి సహకరించాలని కోరారు. ప్రతిరోజు ప్లాస్టిక్ కవర్లు, గ్లాసుల నివారణపై ప్రజలకు షాపుల వారికి అవగాహన కల్పిస్తున్నామన్నారు.అయినప్పటికీ కొందరు వ్యక్తులు దొంగ చాటుగా ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు తీసుకొచ్చి అమ్ముతున్నారని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## తొలగించిన కార్మికులను వెంటనే విధులలోకి తీసుకోవాలి

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఏఐటియుసి రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా గురువారం ఏఐటీయూసీ బాపట్ల జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద విశాఖ ఉక్కు కార్మికుల సమస్యలపై నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ బాపట్ల జిల్లా సమితి ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారంలో అక్రమంగా తొలగించిన కార్మికులందరినీ వెంటనే విధుల్లోకి తీసుకోవాలని విశాఖ ఉక్కు ప్రైవేటు వ్యక్తులకు అప్పగించవద్దని ఉక్కు పరిశ్రమకు సొంత గనులు కేటాయించాలని విశాఖ ఉక్కును ప్రభుత్వం ఆధీనంలో ఉంచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రమేష్ ,సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తన్నీరు సింగరకొండ, చీరాల ,బాపట్ల ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శులు బాసి పైడయ్య, మామిడి బత్తుల అశోక్ జిల్లాలోని చీరాల ,బాపట్ల, రేపల్లె సివిల్ సప్లైస్ ముఠా కార్మికులు, మేస్త్రీలు పాల్గొన్నారు.





## 18 నుంచి అచ్చమాంబ పేరంటాల మహోత్సవం

పామూరు, మేజర్‌న్యూస్: పామూరు మండలంలోని బొట్లగూడూరు పంచాయతీ పరిధిలోని రఘునాథపురం, కమ్మవారిపాలెం గ్రామాలలో వెలసి ఉన్న శ్రీ అచ్చమాంబ తల్లికి పేరంటాల ఉత్సవాలు ఈ నెల 18వ తేదీ నుంచి 22వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు దేవస్థాన కమిటీ చైర్మన్ అడుసుమల్లి నరసింహులు వెల్లడించారు. 18న పసుపు కుంకుమ, సారె కావెళ్ళు,19న గణపతి పూజ, పుణ్యాహవచనం, సాయంత్రం గ్రామ ఉత్సవం, 20న అమ్మవారికి అభిషేకం, సాయంత్రం గ్రామ ఉత్సవం, 21న శ్రీ వెంగమ నాయుడు సమేత శ్రీ అచ్చమాంబ కళ్యాణోత్సవం, మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ, సాయంత్రం కుంకుమార్చన, 22న ఉదయం బండ్ల పొంగళ్లు, మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ, సాయంత్రం రాష్ట్రస్థాయి ఎడ్లబల ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఉత్సవాలకు ప్రాంతీయ భక్తులతో పాటు ఇతర జిల్లాల నుండి కూడా భక్తులు రాకపోకలు ఉంటాయని, అన్నదాన ఏర్పాట్లు, ఆలయ అలంకరణలు, భద్రతా ఏర్పాట్లు పూర్తయ్యాయని అడుసుమల్లి నరసింహులు తెలిపారు.

## సంవత్సర పాలన శుభాకాంక్షలు తెలిపిన జిట్టా

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ప్రమాణ స్వీకారం చేసి సంవత్సరకాలం పూర్తి చేసిన సందర్భంగా గురువారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు తెదేపా మాజీ కౌన్సిలర్ జిట్టా కన్యాకుమారి దంపతులు. సందర్భంగా వారు మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గంలో వ్యాపారవేత్తగా ప్రజలకు పరిచయమై నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తూ ఆపదలో ఉన్న వారిని వేగేశన ఫౌండేషన్ ద్వారా ఆదుకుంటూ ప్రతి పండుగను ప్రజలతో మమేకమై నిర్వహిస్తూ ప్రజలలో ఒకడిగా ముందుకు సాగుతూ 40 సంవత్సరాలుగా టిడిపి జెండా భుజంపై మోస్తూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో మొదటిసారిగా కూటమి అభ్యర్థిగా పోటీ చేసి అఖండ విజయం సాధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏలుబడిలో రాష్ట్రం సుభిక్షం సంక్షేమం దిశగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతూ సంవత్సర కాలంలోనే ప్రజల గుండెలలో సుస్థిర స్థానం ఏర్పరచుకోవటంతో బాపట్ల గడ్డ వేగేశన అడ్డ గా ప్రజా సేవ చేస్తూ 40 సంవత్సరాల చరిత్రను తిరగరాసిన యువ నాయకుడు నరేంద్ర వర్మ రాజు అని పేర్కొన్నారు.

## పట్టణంలో వృద్ధులు అనుమానస్పద మృతి

బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: పట్టణంలో అన్నదమ్ములైన వృద్ధులు మృతదేహాలను ఆలస్యంగా గుర్తించారు. పట్టణ పోలీసుల కథనం మేరకు స్థానికులు చరవాణి ద్వారా అందించిన సమాచారం మేరకు పోలీసులు దర్యాప్తు చేయగా గత నాలుగు రోజుల క్రితం మృతి చెందిన వృద్ధుల మృతదేహాలను గుర్తించారు.బాపట్ల పట్టణం శిఖరం వారి వీధి లో వృద్ధులు అన్నదమ్ములైన బొద్దుపల్లి బాలసుబ్రమణ్య శాస్త్రి (65), సుబ్బయ్య శాస్త్రి (62) నివాసముంటున్న గృహము నుండి దుర్వాసన రావడంతో పక్క ఇంటి వారు పోలీసులకు సమాచారం అందించారు. ఇచ్చిన సమాచారం మేరకు పట్టణ సీఐ ఎస్ఐ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని ఇంటిలోకి ప్రవేశించి మృతుల వివరాలను సేకరిస్తున్నారు. మృతికి గల కారణాలు విచారణ అనంతరం తెలియజేస్తామని పట్టణ సీఐ రాంబాబు అన్నారు. మృతుల్లో ఒకరు గతంలో ఏజీ కాలేజ్ రోడ్లో డెంటల్ డాక్టర్ గా సేవలందించారు. మరొకరు పౌరోహిత్యం చేసేవారు. ప్రస్తుతం పట్టించుకునే నాధుడు లేక ఆకలితో అలమటించి మృతి చెంది ఉండవచ్చునని స్థానికులు భావిస్తున్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: దోర్నాల ఐసిడిఎస్ ప్రాజెక్ట్, సుంకేసుల సెక్టార్ సందలి పుచ్చకాయల పల్లి 2 అంగన్వాడీ కేంద్రంలో సుంకేసుల సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం సిడిపిఓ కమల కుమారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పిల్లలకు అక్షరాభ్యాసం చేసి ఉన్నతమైన స్థానంలో ఉండాలని . అనంతరం మన అంగన్వాడీ పిలుస్తోంది అనే కార్యక్రమంను అంగన్వాడీ పిలుస్తోంది ఆరోగ్యాన్ని ఇస్తుంది. అంగన్వాడీ పిలుస్తోంది.ఈ కార్యక్రమంలో సిడిపిఓ కమల కుమారి, ఎఫ్ఎల్ఎన్ జిల్లా కో ఆర్డినేటర్ సుబ్బారావు, సుంకేసుల సెక్టార్ సూపర్ వైజర్ లక్ష్మీదేవి, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## మేధావుల సదస్సులో తాండ్ర

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఇటీవల పెహల్గాం లో జరిగిన ఉగ్రదానికి ప్రతీకార చర్యగా ఇద్దరు మహిళా సైనికాధికారుల చేత చావు దెబ్బ కొట్టించిన ఘనత భారతదేశ ప్రధాని మోడీ దని కొనియాడారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. స్థానిక కాపు కళ్యాణ మండపంలో భారతదేశ అభివృద్ధి ఆపరేషన్ సింధూరాపై బిజెపి ఆధ్వర్యంలో ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి సమక్షంలో బుధవారం జరిగిన మేధావుల సదస్సులో సైనిక విభాగం నుండి తాండ్ర సాంబశివరావు పాల్గొని ఆపరేషన్ సింధు యొక్క విశిష్టతను భారతదేశ రక్షణ రంగం యొక్క గొప్పతనాన్ని గురించి వివరించారు. జమ్మూ కాశ్మీర్ లోనే వెదల్ గ్రామంలో జరిగిన సైనిక అధికారులు చేత చావు దెబ్బ కొట్టించిన ఘనత ప్రధాని కె దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు బాబు నాగేంద్ర, లక్ష్మీనారాయణ, కృష్ణారెడ్డి బాపట్ల మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు పుట్టా ఆదిశేషారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సి హెచ్ వి కృష్ణారావు, సెక్రెటరీ షేక్ మొహినుద్దీన్, జాయింట్ సెక్రెటరీ పీతా సారధి, ఉమ్మడి గుంటూరు జిల్లా కోఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు శంకర శేషగిరిరావు, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గారావు, మునిపల్లె శ్రీనివాసరావు, రుక్మధరరావు, పసుపులేటి ప్రసాద్, వెంకటకృష్ణారెడ్డి, డి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మాతా శిశు మరణాలు తగ్గించాలి
### - డిఎంహెచ్ఓ విజయమ్మ

బాపట్ల, మేజర్‌న్యూస్: మాతా శిశు మరణాలు తగ్గించాలని అన్నారు బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ. బాపట్ల వైద్య ఆరోగ్యశాఖ జిల్లా కార్యాలయంలో ఆశ మోడల్ ఆఫీసర్స్ సమీక్ష సమావేశంలో కిల్కరి సేవలపై శిక్షణ నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్యా ఆరోగ్య శాఖ జిల్లా అధికారిని మాట్లాడుతూ కిల్కరి కార్యక్రమం గర్భిణీలు బాలింతల కొరకు ప్రవేశపెట్టిందన్నారు. మాతా శిశు మరణాలు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం కెల్కరి కాల్ సెంటర్ను ప్రవేశపెట్టి నాలుగు నెలల గర్భిణి స్త్రీలకు బిడ్డకు సంవత్సరం వచ్చే వరకు తిలకరి కాల్స్ చేస్తారని. కాల సమయంలో రెండు నిమిషాల పాటు ఉంటుందని. తద్వారా తల్లి బిడ్డల ఆరోగ్యం క్షేమ సమాచారాన్ని అందజేస్తుందని. 01244451660 నెంబర్ను గర్భిణీలు చర్వానిలో పొందుపరచుకొని కాల్ వచ్చినప్పుడు ఎత్తి పూర్తిగా సమాచారాన్ని తెలుసుకోవాలని మరల తిరిగి సమాచారాన్ని తెలుసుకోవాలి అంటే 13423 అనే టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయవచ్చునని తెలిపారు. ఆశ మోడల్ ఆఫీసర్స్ పిహెచ్సి పరిధిలో ఉన్న గర్భిణీలు బాలింతలకు ఆశా ఏఎన్ఎంలు ద్వారా కలిసరి గురించి అవగాహన కల్పించాలని చర్వానిలో ఎలకరి నెంబర్ను సేవ్ చేయించాలని అప్పుడు మాత్రమే కాలు వచ్చినప్పుడు వినగలుగుతారని తెలియజేశారు. కిలకరి సేవలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్సివిపిఓ డాక్టర్ లలిత రాజేశ్వరి, డిపిఓ ప్రేమ్ పావని, డి పి హెచ్ ఎన్ ఓ ఇంచార్జ్ ఎం పద్మావతి, సుజాత, దయ జీవో పరమేశ్వరి, కిల్కరి రీజనల్ ప్రోగ్రాం ఆఫీసర్ బి. రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాన్ని ప్రశ్నిద్దాం రండి

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తయిన ఎన్నికల హామీలు అమలు పరచాలని ముఖ్యంగా విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్, నిరుద్యోగ భృతి చెల్లించని డిమాండ్ చేస్తూ నిరసన ర్యాలీ నేడు నిర్వహించనున్నామని పెద్ద ఎత్తున విద్యార్థులు తల్లిదండ్రులు యువత చేయి కలిపి పాల్గొని ప్రభుత్వాన్ని ప్రశ్నిద్దాం అని పిలుపునిచ్చారు బాపట్ల జిల్లా యువజన విభాగ అధ్యక్షులు కోకిల గద్ద చెంచయ్య. బాపట్ల పట్టణం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో యువత పోరు కార్యక్రమం పై జిల్లా యువజన అధ్యక్షుడు పత్రికా సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా చెంచయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి చేసుకున్న కూడా అనేక హామీలు ఇచ్చి ఇంతవరకు ఏ ఒక్క హామీను పూర్తిగా అమలు చేయనందున వైయస్సార్ సిపి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి బాపట్ల జిల్లా అధ్యక్షులు మేరుగ నాగార్జున సూచనల మేరకు నేడు ఉదయం పట్టణంలోని రథం బజార్ సెంటర్ వద్ద ఉన్న బాపట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వరకు నిరసన కార్యక్రమం చేపట్టి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కు వినతి పత్రం అందజేయనునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల యువజన విభాగ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షుడు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహర్షి ఆశ్రమ గోశాలలో ప్రత్యేక పూజలు

బాపట్ల మేజర్ న్యూస్: శ్రీ మహర్షి ఆశ్రమ గోశాలలో మూలా నక్షత్రం గురువారం ఆషాఢ మాస సందర్భంగా అష్టోత్తర శత కలశాలతో జేష్ట అభిషేకోత్సవం, వృషభ గోపూజ, క్షేత్రపాలక దేవత హెూమం శ్రీ నవ నాగ సహిత మానస దేవికి నిర్వహించారు. అనంతరం అష్టోత్తర కలశాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించి మహా ప్రసాద వితరణ కార్యక్రమం భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బాబు నాగేంద్ర, మామిడి రాజశేఖర్ పద్మావతి దంపతులు శ్యామల దేవి, కొట్రా శ్రీదేవి, యామిని, శ్రీ లక్ష్మీ, మడిశెట్టి భ్రమరాంబ, శ్రీనివాస్ రెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీనివాసరావు వరలక్ష్మి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

# అగ్నిగుండంలో వెలసిన శక్తిరూపిణి శ్రీ అచ్చమాంబ తల్లి



పామూరు, మేజర్‌న్యూస్: పామూరు మండలంలోని బొట్లగూడూరు పంచాయతీ పరిధిలో రఘునాథపురం – కమ్మువారిపాలెం గ్రామాల సరిహద్దులో వెలసిన శ్రీ అచ్చమాంబ తల్లి దేవస్థానం లో ఈనెల 18 నుంచి 22వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా గురు వారం ఉదయం ఆలయంలో విశేష పూజలు నిర్వహించిన అనంతరం బ్రహ్మోత్సవాల గోడపత్రిక ను దేవస్థానం కమిటీ చైర్మన్ అడుసుమల్లి నరసింహులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు. ఆవిష్కరణ అనంతరం అడుసుమల్లి నరసింహులు మాట్లాడుతూ ఈనెల 18 నుంచి 22వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం అని తెలిపారు. ఈ పుణ్యక్షేత్రంలో తల్లి అగ్నిగుండం ప్రవేశించిన ప్రాంగణంలో మూడు రాత్రులు నిద్రించి తలచిన కోరికను అమ్మవారికి చెప్పితే సకల కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం అని పేర్కొన్నారు. ఈ ఏడాది కళ్యాణోత్సవం, బండ్ల పొంగళ్లు, ఎడ్లబల ప్రదర్శన వంటి విశేష కార్యక్రమాలు భక్తులకు ప్రత్యేక అనుభూతిని కలిగించనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అచ్చమాంబ దేవస్థాన కమిటీ చైర్మన్ అడుసుమల్లి నరసింహులు, ధర్మకర్త అడుసుమల్లి చెంచయ్య, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, మన్నం రమణయ్య, కోటపాటి రాజా, గుర్రాల నాగేశ్వరరావు, బాల, కోటపాటి వెంకటేశ్వర్లు, చీమలదిన్నె మల్లికార్జున, గుంజి మల్లికార్జున, గుంజి బాల లక్ష్మయ్య, పోలినేని సత్యం, వెంకటాద్రి, ఏలూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పరిశోధన కేంద్రంలో కళాశాల విద్యార్థులు




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరిబాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థులు తమ కోక ఎడ్యుకేషన్ విహారయాత్రలో భాగంగా అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లాలోని చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పరిశోధన కేంద్రంలో వ్యవసాయ వంగడాల గురించి వివిధ రకాల వ్యవసాయ ఉత్పత్తులు పంటలు పండించే విధానం పరిశోధన కేంద్రంలో చేపడుతున్న వ్యవసాయ యాంత్రీకరణ విధానం పనిముట్లు వివిధ రకాల వ్యవసాయ పంటలు పండించే విధానం తెగుళ్ల నివారణకు ఎరువుల ఉపయోగం ఇతర వ్యవసాయ విధానం గురించి శాస్త్రవేత్తలు విద్యార్థులకు వివరించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు, ప్రోగ్రాం కోఆర్డినేటర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ సుస్మిత, విద్యార్థులు పాల్గొన్నారు.



## టిడిపి పాలనపై ఆనందోత్సవాలు

పెద్దారవీడు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ఆదేశాలమేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ఏడాది అయిన సందర్భంగా పెద్దారవీడు గ్రామంలో గొట్టం రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: నవ్యాంధ్ర నిర్మాత అలుపెరగని పోరాటయోధుడు నిత్యం ప్రజల కొరకే జీవితం అంకితం చేసిన ప్రజల మనిషి ముఖ్యమంత్రి. జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి ఏడవ వార్డు నెంబర్ షేక్ హర్షద్ పాలాభిషేకం చేశారు. టిడిపి నాయకులు. బట్టు సుధాకర్ రెడ్డి, దొడ్డ శేషాద్రి. ఈదర మల్లయ్య, చంటి ఆధ్వర్యంలో సాయంత్రం నటరాజ్ సెంటర్ వద్ద చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసినారు. బట్టు. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు తల్లికి వందనం ప్రతి పిల్లవాడి తల్లి అకౌంట్లో డబ్బులు పడిన సందర్భంగా దోర్నాల నటరాజు సెంటర్ వద్ద చంద్రబాబు నాయుడుకి పాలాభిషేకం చేసి బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్న కూటమి నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు గత వైసీపీ ప్రభుత్వం ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి అమ్మ ఒడి అని చెప్పి మోసం చేసింది. మాది మాటల ప్రభుత్వం. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మాది చేతల ప్రభుత్వం. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన ప్రకారం ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ అకౌంట్లో డబ్బులు పడినందుకు చంద్రబాబుకి హ్యాట్సాఫ్ అని పిల్లలు తల్లిదండ్రులు, కూటమి నాయకులు ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

## యువత ప్రభుత్వంపై పోరుకు చేయిచేయి కలపండి

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: విద్యార్థుల తల్లిదండ్రులకు మద్దతుగా ప్రభుత్వంపై యువత పోరు నిరసన ర్యాలీలో విద్యార్థులు వైయస్సార్ సిపి మద్దతు దారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు పిట్టల వాని పాలెం మండల వైయస్సార్సీపి యువజన అధ్యక్షుడు షేక్ మౌలాలి. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్న ఫీజు రీయింబర్స్మెంట్, నిరుద్యోగ భృతి చెల్లించని కారణంగా రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు నేడు శుక్రవారం బాపట్ల పట్టణం రథం బజార్ లోని వైఎస్ఆర్సీపీ కార్యాలయం నుండి వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షుడు మేరుగు నాగార్జున అధ్వర్యంలో ఆరు నియోజకవర్గ సమన్వయకర్త లతో జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించటం జరుగుతుంది అని ఒక ప్రకటనలో తెలియజేశారు మౌలాలి. మండలంలోని విద్యార్థులు తల్లీ తండ్రులు, వైఎస్ఆర్సీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కూటమి పాలన సంబరాలు

బాపట్ల, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో బాపట్ల నియోజకవర్గం ప్రగతి దిశగా వేగంగా అడుగులు వేస్తూ మౌలిక వసతుల కల్పనతో ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. బాపట్ల పట్టణం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పాలనకు ఏడాది పూర్తయిన సందర్భంగా కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పత్రికా సమావేశం నిర్వహించి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు సంక్షేమ పథకాల వివరాలు తెలియజేశారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా నియోజకవర్గంలో 30,498 పెన్షన్ దారులకు ప్రతినెలా రూ. 13 కోట్ల 285 00 అంది స్తున్నామన్నారు. బాపట్ల మండలంలో 10341, పట్టణంలో 6, 402, కర్లపాలెం మండ లంలో 78 59, పిట్టలవానిపాలెం మండలంలో 5887 మంది కి పెన్షన్ పంపిణీ చేస్తున్నామని ఇది కూటమి ప్రభు త్వం అర్హులైన లబ్ధిదారులకు ఆసరాగా అందిస్తు న్నటు వంటి అద్భుతమైన పథకం అని తెలియ జేశారు. నిరుపేదల ఆకలి తీర్చడానికి బాపట్ల పట్టణంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేశామ న్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఇప్పటివరకు నియోజక వర్గంలో 254 మంది అర్హులైన లబ్ధిదారులకు రూ. 2 కోట్ల 45 లక్షల 54150 వైద్య ఖర్చులు నిమిత్తం అందజేశామన్నారు. దీపం పథకం 2.0 కింద 47739 మంది లబ్ధిదారులకు రూ.872 చొప్పున మొదటి ఇన్స్టాల్మెంట్ మొత్తం రూ.4 కోట్ల 16 లక్షల 28 వేల,408 లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని తెలిపారు. మత్స్యకారుల వేట నిషేధ భృతి 1441 మత్స్యకార కుటుంబాలకు రూ.20, 000 చొప్పున మొత్తం రూ. రెండు కోట్ల 88 లక్షలు పంపిణీ చేశామన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా 37 మంది లబ్ధిదారులను గుర్తించి రూ. 74 లక్షల బ్యాంకు రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు.

# జగన్ పర్యటనలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన ఎవర్నీ వదిలిపెట్టం



**సిసి ఫుటేజ్ ఆధారంగా 18 మంది గుర్తింపు**

**తొమ్మిది మంది అరెస్ట్, మిగతా త్వరలో అరెస్టు చేస్తాం**

**జిల్లా అడిషనల్ ఎస్పీ కె.నాగేశ్వరరావు**

పొదిలి, మేజర్ న్యూస్: పొగాకు రైతుల సమస్యలను తెలుసుకునేందుకు పొదిలి వచ్చిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనలో శాంతియుతంగా నిరసన వ్యక్తులు చేస్తున్న మహిళలు, పోలీసులపై చెప్పులు, రాళ్లు, వాటర్ బాటిల్లతో దాడులు చేసి శాంతి భద్రతల విఘాతం కలిగించిన ఏ ఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని అడిషనల్ ఎస్పీ కే.నాగేశ్వరరావు అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఫిలింలో జగన్ పర్యటన విజయవంతం చేసేందుకు 965 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. వైకాపా అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరవడంతో పోలీసు శాఖ సమయస్ఫూర్తిగా వివరిస్తూ శాంతియుతంగా రోడ్డు షో జరిగేలా చూసామన్నారు. రాజధాని మహిళలపై ఒక చానల్లో వచ్చిన అనుచిత వ్యాఖ్యలకు మహిళలు ప్రజాస్వామ్యానికి లోబడి శాంతియుతంగా నిరసన కార్యక్రమం ఏర్పాటు చేస్తుంటే, ర్యాలీలో పాల్గొన్న కొంతమంది అల్లరి మూకలు శాంతి భద్రతలకు విఖాతం కలిగించాలనే ఉద్దేశంతో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు, పోలీసులపై చెప్పులు ,రాళ్లు, వాటర్ బాటిలతో దాడి చేశారన్నారు. ఈ సంఘటన ఎంతో దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ ఘటనలో ముగ్గురికి గాయాలు అయ్యాయని, మరి కొంతమంది పోలీసులు కూడా గాయపడ్డారన్నారు. ఇదే ఘటనలో దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణపై కూడా అల్లరి మొక్కలు చెప్పులు విసిరారన్నారు. పొగాకు బోర్డులో అమ్మకానికి వచ్చిన పొగాకుబేళ్లను అల్లరి మూకలు విచక్షణ రహితంగా తొక్కి నష్టపరిచారన్నారు. జగన్ పర్యటనలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన 18 మందిని సిసి ఫుటేజ్ ల ఆధారంగా గుర్తించి తొమ్మిది మందిని అరెస్టు చేయడం జరిగింది అన్నారు. మిగిలిన వారిని కూడా త్వరలో అరెస్టు చేస్తామని తెలిపారు. దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జరికల్ పర్యటనలో రోడ్ షో అనుమతి ఇవ్వలేదని చెప్పారు. ఊహించిన దాని కంటే అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనడంతో హెలిపాడ్ వద్ద నుండి పోలీసులు సమయస్ఫూర్తిగా వ్యవహరిస్తూ శాంతియుతంగా రోడ్ షో జరిగేలా చూసామన్నారు. అయితే అడుగడుగునా అల్లరి మూకలు రెచ్చిపోయి విధ్వంసం సృష్టించేందుకు ప్రయత్నాలు చేశారన్నారు. రాజధాని మహిళలకు క్షమాపణ చెప్పాలని శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన మహిళలు పోలీసులపై రాళ్లు చెప్పులతో దాడులు చేయడం దురదృష్టకరమన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. సమావేశంలో టి.వెంకటేశ్వర్లు, వి. రామారావు, జి.హసన్, ఎస్సై వి.వేమన పాల్గొన్నారు.



## గునుపూడి ఆధ్వర్యంలో రాజధాని మహిళలకు క్షమాపణ చెప్పాలని నిరసన

పొదిలి, మేజర్న్యూస్: పొగాకు రైతులను అండగా నిలబడేందుకు వచ్చిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. అమరావతి రైతుల మహిళలను వేశ్యలు అన్నందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి క్షమాపణ చెప్పాలని స్థానిక అమ్మవారి శాల వీధి వద్ద టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాజీ ఎంపిటిసి గునుపూడి మాధవి ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు, టిడిపి శ్రేణులు నల్ల బ్యాడ్జిలు ధరించి, ప్లే కార్డులతో నిరసన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో టిడిపి మహిళా నాయకులు సోమిశెట్టి శ్రీదేవి, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష,స్వామి రాజా, తిరుపతమ్మ, అనసూయ, సరైనోడు పాల్గొన్నారు.

## మహిళల నిరసన ర్యాలీలో గాయపడ్డ పెరుమాళ్లను పరామర్శించిన గునుపూడి



పొదిలి, మేజర్ న్యూస్: పొగాకు రైతుల కష్టాలు తెలుసుకోవడానికి వచ్చిన మాజీ సీఎం జగన్ రోడ్ షోలో స్థానిక అమ్మవారి శాల వద్ద రాజధాని మహిళలకు క్షమాపణ చెప్పాలని శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న వారిపై వైకాపా మూకలు దాడి చేయడంతో కాలువలో పడి గాయపడిన పేరుమాల్ల చెంచు నారాయణను గురువారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఆయన నివాసంలో పరామర్శించారు. పరామర్శించిన వారిలో శివాలయం చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, ఉప సర్పంచ్ షేక్ జిలాని భాష, మాజీ ఎంపిటిసి గాలి ముట్టి నరసింహారావు, మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున ఉన్నారు.

# మార్కాపురం విజయోత్సవ ర్యాలీలో టిడిపి శ్రేణులు



పొదిలి, మేజర్న్యూస్: తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మార్కాపురంలో నిర్వహించే విజయోత్సవ బైక్ ర్యాలీకి గురువారం టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. స్థానిక ఒంగోలు రోడ్ లోని స్నేహ పందు చికెన్ సెంటర్ వద్ద నుండి మార్కాపురం అడ్డ రోడ్డు వరకు బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం మార్కాపురం కు తరలి వెళ్లారు. విజయోత్సవ బైక్ ర్యాలీకి తరలి వెళ్లిన వారిలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, ఐకాన్ స్టార్ వరికుంట్ల నిరంజన్, వరికుంట్ల డేవిడ్, మాజీ వార్డు సభ్యులు రోళ్ళ శ్రీను, వేలుగోలు వెంకటేశ్వర్లు, మస్తాన్ భాష, అమర్, జహీర్, మహబూబ్ సువాహాని ఉన్నారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై విచారం

**విమాన ప్రమాద బాధితులకు ప్రగాఢ సానుభూతి, మృతులకు సంతాపం**

**ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మీ**



దర్శి, మేజర్న్యూస్: అహ్మదాబాద్ సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ విషాదకర ఘటన యావత్ దేశాన్ని కూడా దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆమె అన్నారు. విమాన ప్రమాద బాధితులకు ప్రగాఢ సానుభూతి, మృతులకు సంతాపం ప్రకటి స్తున్నట్లు తెలిపారు. ఇలాంటి పెనువిషాదాన్ని కలలో కూడా ఊహించలేదని డాక్టర్ లక్ష్మీ అన్నారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయి వారందరి ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నామ న్నారు. గురువారం ఈ మేరకు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని, వారందరూ క్షేమంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నట్లు తెలిపారు. దేశంలోనే కోట్లాదిమంది ప్రజలందరి ప్రార్ధనలు వారితోనే ఉన్నా యన్నారు. ఘటన జరిగిన వెంటనే రంగంలోకి దిగిన సహాయ బృందాలు, వేగంగా చర్యలు చేపడుతున్న కేంద్ర ప్రభుత్వానికి డాక్టర్ లక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.

## యడవల్లిలో సోలార్ పార్క్ స్థలాన్ని సబ్ కలెక్టర్ త్రివినాగ్ పరిశీలన



పెద్ద దోర్నాల, మేజర్న్యూస్: మండలంలోని యడవల్లి వద్ద పియం కెయుఎస్యుయం పథకంలో భాగంగా సోలార్ పార్కు ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్థలాన్ని సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ పరిశీలించారు. బలిజేపల్లి రహదారిలోని కొండ ప్రాంతంలో 9 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్నట్లు సబ్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అశోక్రెడ్డి, రెవిన్యూ అధికారులు, టిడిపి మండల కన్వీనర్ మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

## మండల వ్యవసాయ శాఖ అధికారిగా దేవిరెడ్డి



పొదిలి, మేజర్న్యూస్: మండల వ్యవసాయ శాఖ అధికారిగా దేవి రెడ్డి శ్రీనివాస్రెడ్డి గురువారం నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఇప్పటి వరకు ఇక్కడ మండల వ్యవసాయ శాఖ అధికారిగా బాధ్యతలు నిర్వహించిన షేక్ జైనులాబ్దిన్ కనిగిరి కి బదిలీ అయ్యారు. మార్కాపురంలో ఏవోగా బాధ్యతలు నిర్వ హిస్తున్న దేవిరెడ్డి శ్రీనివాస్రెడ్డి పొదిలి ఏవోగా బాధ్యతలు చేపట్టారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వేళల రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఏవో గా బాధ్యతలు చేపట్టిన దేవి రెడ్డిని సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వ్యవసాయ శాఖ బదిలీల్లో ఆఫీస్ బేరర్స్కు వినహాయింపు ఇవ్వాలి

**– ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోమటిగుంట వెంకటేశ్వర్లు**

ఒంగోలు, మేజర్న్యూస్: వ్యవసాయ శాఖలో జరుగు తున్న బదిలీల ప్రక్రియలో ఆఫీస్ బేరర్స్కు వినహాయింపు ఇవ్వాలని ఏపి ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోమటిగుంట వెంకటేశ్వర్లు పత్రికా ప్రకటన ద్వారా గురువారం డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశాలు ఉన్న ప్పటికీ జిల్లా వ్యవసాయ శాఖలో అందుకు విరుద్ధంగా బదిలీల్లో ఆఫీస్ బేరర్స్కు అవకాశం కల్పించగపోవడం దారుణం అన్నారు. నాల్గవ తరగతి ఉద్యోగులు కొంత మంది యూనియన్ ఉన్నప్పటికీ వారిని బదిలీలు చేస్తున్నట్లు తెలిపారు. సంఘం జిల్లా కోశాధికారిగా ఉన్న సుబ్బారావు అనే ఆఫీసర్ బేరర్ అయిన వ్యక్తిని ఒంగోలు నుండి గిద్దలూరుకి మార్చడం జరిగింది. మార్కాపురం తాలూకా యూనిట్ అధ్యక్షులైన బొప్పరాజ సుబ్బయ్యను గిద్దలూరు వ్యవసాయ శాఖ కార్యాలయం ఏడిఏ రెగ్యులర్ కార్యాలయానికి మార్చారు. మార్కాపురం తాలూకా యూనిట్ బ్రాంచ్లో పని చేస్తున్న విష్ణు అనే వ్యక్తిని మార్కాపురం నుండి ఒంగోలుకు మార్చడం జరిగింది. ఇలా చేయడం వలన సంఘ నేతలు ఇబ్బందులు పడే పరిస్థితి ఉంది. అన్నీ శాఖల యందు ఆఫీస్ బేరర్స్కు అవకాశం ఉచ్చారు. కాని వ్యవసాయ శాఖలో మాత్రం అందుకు విరుద్ధంగా అధికారులు వ్యవహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన సంఘ సభ్యులకు బదిలీల్లో న్యాయం జరగలేదు. జిల్లా కార్యాలయంలోనే ఒకే స్థానంలో 30 సంవత్సరాల నుండి పని చేస్తున్న వాళ్ళుఅధికారులకు కనిపించలేదా..? అని ప్రశ్నించారు.

## తెనాలి పోలీస్ హింసపై 14న విజయవాడలో సదస్సు : దారా అంజయ్య

### దళిత నేత నీలం అధ్యక్షతన జరిగే సదస్సును జయప్రదం చేయాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : తెనాలిలో దళిత ముస్లిం యువకులపై తెనాలి సిఐలుద్దరూ జరిపిన తాలిబన్ తరహా పోలీస్ దాడిని సమర్థిస్తూ హెూం మంత్రి అనిత చేసిన చట్ట విరుద్ధమైన వ్యాఖ్యలపై ఈనెల 14న విజయవాడ ప్లస్ క్లబ్ లో సదస్సు జరుగుతుందని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దారా అంజయ్య ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. తెనాలిలో పోలీస్‌పై హత్య యతనం చేశారని కట్టు కథలతో ముగ్గురు దళిత ముస్లిం యువకులపై గంజాయి బ్యాచ్‌గా ముద్ర వేసి తెనాలి టూ టౌన్ సీఐ రాముల నాయక్ మరియు త్రీటౌన్ సిఐ రమేష్ బాబులు తాలిబన్ తరహా పోలీస్ వేశారన్నారు అనాగరిక ఆటవిక పోలీస్ హింసను సమర్థిస్తూ పోలీసులు కొడితే తప్పే ముందని చట్టాలను అమ్మలు చేయాల్సిన కోర్టులో శిక్షలు వేయించాల్సిన హెూంమంత్రి అనిత చట్ట విరుద్ధంగా పోలీస్ హింసను సమర్థించడం రాజ్యాంగ వ్యతిరేకం అన్నారు. ఒంగోలులో జరిగిన తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ రౌడీ షీటర్ వీరయ్య చౌదరి హత్యపై హుటాహుటిన అర్ధరాత్రి ఒంగోలు వచ్చిన హెూం మంత్రి అంత్యక్రియలకి వచ్చిన చంద్రబాబు తెనాలి దళిత ముస్లిం యువకులపై పోలీస్ బహిరంగ దాడిని సమర్ధించడం సిగ్గ చేటు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరమైన సందర్భంగా తెనాలిలో దళిత ముస్లిం యువకులపై తాలిబన్ తరహా పోలీస్ దాడిని వ్యతిరేకిస్తూ సమర్ధించిన హెూం మంత్రి వ్యాఖ్యలకు వ్యతిరేకంగా ఈనెల 14న విజయవాడ ప్రెస్ క్లబ్‌లో శనివారం 10 గంటలకు దళిత నేత నీలం నాగేంద్ర రావు అధ్యక్షతను సదస్సు జరుగుతుంది అన్నారు ఈ సదస్సుకు రాష్ట్రంలోని హక్కుల సంఘాలు, కమ్యూనిస్టు పార్టీలు, దళిత రాజకీయ పార్టీ నాయకులు హాజరవుతున్నారని. మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దారాంజయ ఒక ప్రకటనలో తెలిపారు.

## మత్తుకు దూరం ఉండాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్‌లో జిల్లా ఈగల్ సెల్ ఏర్పాటుపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. డిపో మేనేజర్ డి. శ్రీనివాసులు బస్ డ్రైవర్స్‌కు కండాక్టర్స్ పోలీస్ సిబ్బంది ఎన్‌డిపిఎస్ చట్టాలు, మాదకద్రవ్యాలు రవాణా మాదకద్రవ్యముల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావములపై అవగాహన కల్పించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల సమాచారం తెలుపుటకు టోల్ ఫ్రీ నెంబర్ 1972కు ఫోన్ చేయాలని, వివరాలు గోప్యం ఉంచడం జగుతోందని తెలిపారు.

## మండల వ్యవసాయ అధికారిగా కిషోర్‌బాబు

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండల అగ్రికల్చర్ ఆఫీసర్‌గా జి. కిషోర్ బాబు బాధ్యతలు చేపట్టారు. గురువారం మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో అగ్రికల్చర్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ముందుగా సిహెచ్ అజయ్ కుమార్, గ్రామ వ్యవసాయ అసిస్టెంట్‌లు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వారికి స్వాగతం చెప్పడం జరిగింది. మండలంలో జరుగుతున్న వ్యవసాయ శాఖ సంబంధించిన అన్ని వివరాలు, ప్రభుత్వ పథకాల అమలు తీరు గురించి సిబ్బందిని అడిగి తెలుసుకోవడం జరిగింది. గతంలో ఇక్కడ పనిచేసిన టిబిజె మోహన్ రెడ్డి, బాపట్ల జిల్లాకు టెక్నికల్ ఏవోగా బదిలీపై వెళ్లడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఏఈవో అజయ్ కుమార్, కరీముల్లా విఏఏలు తదితరులు పాల్గొన్నారు.



## మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం

### - పాఠశాలల పున:ప్రారంభం రోజునే సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం

### - డిఆర్ఆర్ఎం స్కూల్లో విద్యార్థులకు అన్నం వడ్డించిన జేసి గోపాలకృష్ణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: మెరుగైన విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ చెప్పారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా బలవర్ధకమైన సన్నబియ్యంతో వండిన ఆహారాన్ని గురువారం ఒంగోలులోని డి.ఆర్.ఆర్.ఎం మున్సిపల్ పాఠశాలలో విద్యార్థులకు ఆయన వడ్డించారు. సన్న బియ్యంతో చేసిన ఆహారంతో పాటు పాఠశాలలు పునః ప్రారంభమైన రోజునే విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లను కూడా అందించే కార్యక్రమాన్ని పాఠశాలలో పండుగ వాతావరణంలో చేపట్టారు. జాయింట్ కలెక్టర్‌తో పాటు ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ వరలక్ష్మి, జిల్లా పౌర సరఫరాల అధికారి పద్మశ్రీ, విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వరప్రసాద్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారం అందేలా మెనూలో మార్పులు చేయడంతో పాటు అందించే ఆహారంలో నాణ్యత పైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 సరస్వతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రావు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ అప్పారావు, ఇతర ఉపాధ్యాయులు, భోజనేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్ నారాయణరెడ్డిని కలసిన టిడిపి నేతలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో గురువారం నూతన తహసిల్దార్ ఎస్.ఎల్.నారాయణ రెడ్డిని మండల టిడిపి నేతలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్ప రాజు శ్రీనివాసరావు, మండల టిడిపి నాయకులు చిట్టెంశెట్టి శ్రీనివాసరావు, మండల టిఎన్టియుసి అధ్యక్షులు మందాడి వెంకటేశ్వర్లు, సంతనూతలపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు బొడ్డు శంకర్ బాబు, టిడిపి నాయకులు కొప్పోలు శ్రీనివాసరావు, ఏ.అశోక్ బాబు, వి.కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సేవా సంస్థ 'పని వద్దు - బడి ముద్దు' అనే నినాదంతో ర్యాలీ




బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సొసైటీ ఫర్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ ( సిఫార్డ్ ) స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 'పని వద్దు - బడి ముద్దు' అనే నినాదంతో బాపట్ల మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. బాపట్ల జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా రూపొందించుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని డిసిపిఓ పురుషోత్తం రావు తెలియజేశారు. పిఓఎన్ఐసి కృష్ణ, సిఫార్డ్ కోఆర్డినేటర్ బడుగు కిషోర్, మర్రిపల్లి నాగరాజు, రాము, మున్సిపల్ హై స్కూల్ పిడి కత్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు.




## రుణ నగదు సకాలంలో చెల్లించాలి

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని గణపవరం గ్రామంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో రైతులతో అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో త్రిపురాంతకం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ రాధాకృష్ణ మాట్లాడుతూ బ్యాంకుల్లో రుణాలు పొందినవారు సకాలంలో బకాయిలు చెల్లించి తిరిగి రుణం పొందేందుకు వీలుగా ఉంటుంది అని ఆయన అన్నారు తక్కువ వడ్డీకి రుణం పొందే అవకాశం ఒక బ్యాంకుల ద్వారా మాత్రమే అవకాశం ఉందని సకాలంలో చెల్లించిన వారి కుటుంబాలకు చెందిన బాల బాలికలకు చదువుకునేందుకు 7 లక్షల వరకు తక్కువ వడ్డీతో ఎలాంటి హామీ పత్రాలు లేకుండా రుణ సహాయం అందించబడునని బ్రాంచ్ మేనేజర్ రాధాకృష్ణ పేర్కొన్నారు అదేవిధంగా మహిళలు స్వయంగా అభివృద్ధి చెందినందుకు ముద్ర లోన్ కూడా ఇవ్వబడుతుందని ఆయన అన్నారు. అనంతరం అసిస్టెంట్ మేనేజర్ శీను బాబు మాట్లాడుతూ తక్కువ వడ్డీతో రుణ సహాయం పొందటమే కాక బంగారం తాకట్టుపై కూడా తాకట్టులో ఉన్న బంగారు ఆభరణాలపై రుణాలు చెల్లించిన వారికి మరుసటి రోజే తిరిగి బంగారుఆభరణాలపై రుణసదుపాయం కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని రైతులు, ఎస్బిఐ బీసీ పాయింట్ కోటయ్య, వెంకటరెడ్డి బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ హైస్కూలులో విద్యామిత్ర కిట్లు పంపిణీ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రప్రభుత్వం పంపిణీ చేసిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్లును గురువారం మండలకేంద్రమైన సిఎస్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నీసాబేగం, యస్‌యంసి ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యారంగంలో సరికొత్త రికార్డు సృష్టించే విధంగా టిడిపి కూటమి ప్రభుత్వం యువనేత, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రారంభం రోజున విద్యామిత్ర కిట్లు పంపిణీ చేశారని అదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడానికి డొక్కా సీతమ్మ మధ్యాహ్నభోజన పథకానికి సన్నబియ్యం అందించడం విద్యాభివృద్ధికి నిదర్శనమని అన్నారు. ఈసందర్భంగా పాఠశాల ప్రారంభం రోజున ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు తల్లికివందనం పథకం ప్రారంభించడం రాష్ట్రప్రభుత్వం ప్రజాసంక్షేమం అభివృద్ధికి కృషిచేస్తున్నదానికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఖాదరున్నీసా బేగం, సర్పంచ్ శ్రీరాంపద్మావతి, మండల టిడిపి ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జి యన్.సి.మాలకొండయ్య, యస్‌యంసి చైర్మన్ షేక్ హుస్సేన్ బీ,నాయకులు జె.లక్ష్మీదేవి, బత్తుల వెంకటాద్రి, వెంకటకొండయ్య, కొండిశెట్టి శ్రీను, శేఖర్, పలువురు నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లకు భారీ జరిమానా

కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపిన వారిని అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచిన సంఘటనలో గిద్దలూరు ఫస్ట్ క్లాస్ జడ్జి కే.భరత్ చంద్ర భారీ జరిమానాలను, శిక్షలను విధిస్తూ తీర్పునిచ్చినట్లు స్థానిక ఎస్సై జె.నాగరాజు గురువారం తెలియజేశారు. మద్యం తాగి వాహనం నడిపిన ఐదు మందిని కోర్టులో హాజరుపరచగా ఐదు మందికి రూ. 10వేలు చొప్పున జరిమానా, ఒకరికి నాలుగు రోజులు, ఒకరికి మూడు రోజులు, ఇద్దరికీ రెండు రోజులు, ఒకరికి ఒకరోజు జైలు శిక్షను విధిస్తూ, అలాగే నిందితుల్లో ఒకరికి డ్రైవింగ్ లైసెన్స్‌ను సస్పెండ్ చేస్తూ తీర్పు నివ్వడం జరిగినట్లు ఆయన తెలియజేశారు. గిద్దలూరు ఫస్ట్ క్లాస్ జడ్జి తీర్పు మద్యం తాగి వాహనం నడిపే వారికి ఒక గుణపాఠం లా ఉండాలని, చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని తెలుసుకొని, ఇప్పటికైనా మద్యం సేవించిన వ్యక్తులు వాహనాలు నడపకుండా, చట్టాన్ని గౌరవించి నడుచుకోవాలని తెలియజేశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే పోలీసులు కేసులు పెట్టడం కోర్టులో శిక్షలు విధించడం ఖాయమని హెచ్చరించారు.